TELTEL/2019/79009

కొమురం భీమ్ విలేకరులు కావలెను
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజక వర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
యువ జర్నలిస్టులకు అవకాశం
రిపోర్టర్‌కు ఇ.ఎస్.ఐ. భద్రత ఉంటుంది
కొమురం భీమ్ Komuram Bheem
సంప్రదించగలరు : 85220 24855

KOMURAM BHEEM
తెలుగు దినపత్రిక
# కొమురం భీమ్
ప్రజా సమస్యలపై అక్షర పోరాటం
SIMULTANEOUSLY PUBLISHED PEDDAPALLI, HYDERABAD
సంపుటి : 4 | సంచిక : 50 | 1 ఏప్రిల్ 2023 | ఎడిటర్ : ముల్కల్ల ప్రసాద్ | శనివారం | పేజీలు : 8 | వెల : 4

## సమర్థ నాయకత్వంతోనే
# అభివృద్ధి సాధ్యం

- తెలంగాణలో కెసిఆర్ నాయకత్వం వల్ల అభివృద్ధి పరుగు
- పంచాయితీరాజ్ అవార్డుల పంపిణీలో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్):** నాయకుడు సమర్థుడయితే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణలో ఇప్పుడు సమర్థుడైన సిఎం కెసిఆర్ ఉండడం వల్లనే ఎంతగానో పురోగమించిందని అన్నారు. గ్రామంలో సర్పంచ్ నుంచి రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి వరకు సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదని తేల్చిచెప్పారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను అందించిన సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏడాదిన్నర పాటు పని చేశాను అని కేటీఆర్ తెలిపారు. గ్రామీణ నేపథ్యం గురించి తనకు చాలా తక్కువ తెలుసు. పల్లెలకు ఏం కావాలి. పల్లెల్లో ఏ అవసరాలు ఉన్నాయో ముఖ్యమంత్రికి బాగా తెలుసు. సర్పంచ్ కంటే ఎక్కువగా కేసీఆర్ ఆలోచిస్తారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన నాయకుడు కాబట్టి.. పల్లెలను అభివృద్ధి చేస్తున్నారు. పల్లెకు, పల్లె ప్రజలకు ఏం కావాలో కేసీఆర్‌కు తెలిసినంతగా దేశంలో ఏ నాయకుడికి తెలియదు. కేసీఆర్ తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు ఎన్ఐఆర్డీలో శిక్షణకు హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో ప్రజా ప్రతినిధులు ఏం విధులు నిర్వహించాలో అధ్యయనం చేశారు. తొలిసారి గెలిచిన ప్రజాప్రతినిధులకు తమ విధులపై పూర్తి అవగాహన ఉండట్లేదు. >> మిగతా..4లో

## శ్రీరామచంద్రస్వామికి
# వైభవంగా పట్టాభిషేకం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ దంపతులు
- మంత్రి సత్యవతి తదితరుల హాజరు
- భక్తుల రాకతో కిక్కిరిసిన భద్రాచలం మిథిలా స్టేడియం





**భద్రాచలం, మార్చి 31 (కొమురం భీమ్) :** భద్రాద్రిలో శ్రీరామచంద్ర స్వామికి పట్టాభిషేకం వైభవంగా సాగింది. శ్రీరామచంద్రుడి పట్టాభిషేకానికి దేశంలోని 12 నదుల నుంచి తీసుకొచ్చిన జలాలతో రుత్వికులు అభిషేకం నిర్వహించారు. గవర్నర్ తమిళి సై దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి సత్యవతి రాథోడ్ కూడా హాజరయ్యారు. పట్టాభిషేకం తర్వాత గవర్నర్ పర్ణశాలను సందర్శించారు. సీతారాముల పట్టాభిషేక మహోత్సవానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారి పట్టాభిషేకానికి భక్తులు తరలిరావడంతో భక్తజన సంద్రోహంగా మారింది. పోలీసు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది సీతారాముల కల్యాణం మరుసటి రోజు పట్టాభిషేకం జరుగుతోంది. ఈ పట్టాభిషేకాన్ని పూర్వం 60 ఏళ్లకోసారి జరిపేవారు. కాలక్రమేనా భక్తుల సౌకర్యార్థం >> మిగతా..2లో

## తన రిటైర్ మెంట్ ప్లాన్‌ను వాయిదా వేసుకున్న సోనియా గాంధీ



4



## ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్లు

- కెసిఆర్ తీరుపై మండిపడ్డ జెపి నడ్డా
- మోడీని బ్రోకర్ అన్న కెటిఆర్‌ను ఉరికించి కొడతారు
- తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్న బండి

**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్):** ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగిరినట్లుగా సిఎం కెసిఆర్ వ్యవహార శైలి ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. తెలంగాణలో పాలన చేతగాని కెసిఆర్ దేశాన్ని ఏలుతానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్‌తో కవిత తెలంగాణ పరువు తీసిందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి >> మిగతా..2లో

## దోపిడీదారులు, దొంగలకు అడ్డగా టిఎస్‌పిఎస్సీ

- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను పణంగా పెట్టారు
- విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నా చీమకుట్టినట్లు లేదు
- పూర్తిస్థాయి విచారణ జరపాలని ఇడిని కోరిన కాంగ్రెస్
- కెటిఆర్‌కు సమాచారం ఎక్కడి నుంచి వస్తోందన్న రేవంత్ 4



## నిజామాబాద్‌లో మరో మెడికో ఆత్మహత్య

**హాస్టల్ గదిలో ఉరేసుకుని చనిపోయిన సనత్**
**వరుసగా రెండో ఘటనతో విద్యార్థుల్లో ఆందోళన**



**నిజామాబాద్, మార్చి 31 (కొమురం భీమ్) :** నిజామాబాద్ జిల్లాలో మరోమ మెడికో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవలే ఓ మెడికో ఆత్మహత్య చేసుకోవడం తరవాత మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ స్టూడెంట్ సనత్ శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ లోని తన గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు. తెల్లవారుజామున ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సనత్ ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. >> మిగతా..2లో

## కర్ణాటకలో కారు పార్టీకి
# స్పందన కరువైందా?



**కర్ణాటక, మార్చి 31 (కొమురం భీమ్) :** కర్ణాటకలో కారు పార్టీకి స్పందన కరువైందా? త్వరలో సాధారణ ఎన్నికలు జరిగే ఆ రాష్ట్రం వైపు.. బీఆర్ఎస్ అధిపతి ఎందుకు చూడటం లేదు? మహారాష్ట్రలో వరుస సభలు పెడుతున్న కేసీఆర్.. కర్ణాటకలో ఎందుకు అడుగు పెట్టడం లేదు? ఫ్రెండ్లీ పార్టీ జేడీఎస్ చీఫ్.. కేసీఆర్‌కు హ్యాండ్ ఇచ్చారా? పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ అరుగుతుంది .

**కర్ణాటకలో రెండు చేరికల సభలు**

జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని తలపిస్తోన్న కేసీఆర్.. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. పార్టీని దేశ వ్యాప్తంగా విస్తరించడంపై దృష్టి పెట్టారు. పక్క రాష్ట్రాల్లో ఇతర పార్టీల నాయకులను కారెక్కించడం మీద కాన్సంట్రేట్ చేశారు. అందులో భాగంగా ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్, శశీర్ గమాంగ్, ఆంధ్రప్రదేశ్ నుంచి తోట చంద్ర శేఖర్, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు వంటి వారు బీఆర్ఎస్‌లో చేరారు. అయితే వారంతా హైదరాబాద్‌కే వచ్చి కండువా కప్పుకున్నారు. >> మిగతా..2లో

# పేపర్ లీక్ కేసులో మరో మలుపు

- హవాలా మార్గంలో డబ్బు తరలింపు
- విచారణకు రంగంలోకి దిగనున్న ఈడీ
- మూడోరోజూ కొనసాగిన సిట్ దర్యాప్తు




**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసు మరో మలుపు తిరగనుంది. ఈ కేసును విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగబోతున్నట్లు సమాచారం. దీనిపై కేసునమోదుకు ఈడీ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించి తొలుత బేగంబజార్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఆ తర్వాత దాన్ని సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే 15 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు గ్రూప్-1 పరీక్షలో 100 మార్కులకు పైగా సాధించిన అభ్యర్థులను సైతం విచారిస్తున్నారు. ఈ వ్యవహారంపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా నిధుల మళ్లింపునకు సంబంధించి ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనుంది. సైబరాబాద్ పోలీసులు బట్టబయలు చేసిన డేటా లీకేజీపైనా ప్రత్యేకంగా మరో కేసు నమోదు చేసింది. కాగా ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌లో మొత్తం 6 పరీక్షలకు సంబంధించి 15 ప్రశ్నపత్రాలను సిట్ అధికారులు గుర్తించారు. కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిలు వాటిని లీక్ చేసి లక్షల సొమ్మును వెనకేసుకున్నారు. టీఎస్‌పీఎస్సీ ఇప్పటి వరకు మొత్తం ఏడు పరీక్షలు నిర్వహించగా వాటిలో అయిదు ప్రశ్నపత్రాలు లీక్ అయినట్లు నిర్ధారణ అయింది. కమిషన్ కార్యదర్శి వద్ద పీఏగా పనిచేస్తున్న ప్రవీణ్ ఏఈ ప్రశ్నపత్రాన్ని తన స్నేహితురాలు రేణుకకు రూ.10 లక్షలకు అమ్మాడు. ఆ తర్వాత రేణుక, ఆమె భర్త డాక్యానాయక్ దాన్ని మరో ఐదుగురికి అమ్మి >> మిగతా..2లో

## పోలీసులతో అడ్డుకోవడం కాదు
# పేపర్ లీకేజీ దోషులను పట్టుకోండి

- నిరంకుశంగా పోలీసులతో ధర్నాలు అడ్డుకోలేరు
- ఉద్రిక్తంగా మారిన షర్మిల టిఎస్‌పిఎస్‌సి ముట్టడి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ షర్మిల



**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్) :** భారీగా పోలీసులును పెట్టి తనను అడ్డుకునే బదులు..టిపిఎస్సీ పేపర్ల లీకేజీ జరక్కుండా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తనను అడ్డుకోవడంలో ఉన్న శ్రద్ధ పరీక్షా పత్రాల లీకేజీ అరికట్టడంలో లేకుండా పోయింద న్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం టీఎస్పీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. తన పార్టీ కార్యకర్తలతో కలిసి టీఎస్పీఎస్సీ ముట్టడికి యత్నించిన షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. టీఎస్పీఎస్సీ ఆఫీసుకు అరకిలోమీటర్ ముందే షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో షర్మిల తన కార్యకర్తలతో అక్కడే రోడ్డుపై బైఠాయించి >> మిగతా..4లో

కొమురం భీమ్
Komurambheem Telugu Daily



# నిజామాబాద్‌లో మరో మెడికో ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాత)

మృతుడు సనత్ ది పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిగా గుర్తించారు. మెడికల్ స్టూడెంట్ ఆత్మహత్యపై కాలేజీ నిర్వహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సనత్ ఆత్మహత్యకు కారణాలు ఏంటీ.. ఎందుకు ఇలా చేశాడు అనే విషయాలపై అతని స్నేహితులు, సహచర విద్యార్థుల ద్వారా వివరాలు రాబడుతున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. కాగా నెల రోజుల క్రితం నిజామాబాద్‌లో హర్ష అనే మెడికల్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ వైద్య విద్యార్థి స్వస్థలం మంచిర్యాల జిల్లా జిన్నారం. అర్ధరాత్రి రెండు గంటల వరకూ తోటివారితో కలిసి చదువుకున్న హర్ష.. తెల్లవారేసరికి హాస్టల్ గదిలో శవమై కనిపించాడు. ఏమైందో ఏమో కానీ ఉరేసుకుని బలవన్మరణం పాలయ్యాడు. హర్ష నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణం తెలియరాలేదు. ఇప్పుడు మరో విద్యార్థి సూసైడ్ చేసుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వరుస ఘటనలు విద్యార్థుల్లోనూ కలకలం రేపుతోంది.

# శ్రీరామచంద్రస్వామికి వైభవంగా పట్టాభిషేకం

(మొదటి పేజీ తరువాత)

పట్టాభిషేకంలో మార్పులు చేసి 12 ఏళ్లకోసారి నిర్వహిస్తున్నారు. భద్రాచలంలో సీతారాముల వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామ పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరుగుతున్నది. మిథిలా స్టేడియంలో పట్టాభిషేక కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటలవరకు ఈ కార్యక్రమం కొనసాగింది. భక్తులు భారీగా తరలిరావడంతో మిథిలా ప్రాంగణం నిండిపోయింది. భక్తులకు ఎలాంటి ఇంబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, రామచంద్రుడికి మినహా మరే ఇతర దైవ స్వరూపానికీ పట్టాభిషేక వేడుక నిర్వహించరు. ప్రతి పుష్కరానికి అంటే పన్నెండేండ్లకొకసారి శ్రీరామ సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకాన్ని, 60 ఏండ్లకొకసారి ప్రభవనామ సంవత్సరంలో శ్రీరామ మహా సామ్రాజ్య వైభవ పట్టాభిషేకాన్ని నిర్వహిస్తారు. 1999లో శ్రీరామునికి ప్రథమ పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాన్ని, 2011లో రెండో పుష్కర పట్టాభిషేకాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్నది మూడోది.

# పేపర్ లీక్ కేసులో మరో మలుపు

(మొదటి పేజీ తరువాత)

రూ.25 లక్షల వరకూ వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. గ్రూప్ 1 ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన లావాదేవీలు ఇంకా తెలియరాలేదు. ఈ లావాదేవీల గుట్టు రట్టు చేసేందుకే ఈడీ రంగంలోకి దిగుతోందని సమాచారం. ఈ మేరకు టీఎస్ పీఎస్ సీ పేపర్ లీక్ కేసుపై ఈడీ దృష్టి పెట్టిందని అంటున్నారు. డబ్బులన్నీ హవాలా మార్గంలో జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. సిట్ దర్యాప్తు జరిపిన పత్రాలను కోర్టు నుంచి తీసుకునే యోచనలో ఈడీ ఉన్నట్లు తెలుస్తోంది. సిట్ అదుపులో ఉన్న నిందితులను విచారిస్తే హవాలా లావాదేవీల గురించి బయటపడే అవకాశం ఉంది. మరోవైపు పేపర్ లీక్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ముగ్గురు నిందితులను సీసీఎస్ నుంచి హిమాయత్ నగర్ సిట్ ఆఫీస్ కి తరలించారు పోలీసులు. నిందితులు శమీమ్, సురేష్, రమేష్‌లను మూడోరోజు సిట్ విచారిస్తోంది. గురువారం ముగ్గురు నిందితుల ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎల్బీనగర్, ఉప్పల్, సైదాబాద్ లో నిందితులను తీసుకెళ్లి విచారించారు. గ్రూప్ 1 కి సంబంధించిన మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు.

# ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్, మార్చ్ 31 (కొమురం భీమ్) :** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్‌కుమార్, చల్లా వెంకట్రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన చాంబర్‌లో నూతన ఎమ్మెల్సలీలతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కవిత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. కొత్త ఎమ్మెల్సీలను అభినందించారు.

# కర్ణాటకలో కారు పార్టీకి స్పందన కరువైందా?

(మొదటి పేజీ తరువాత)

కానీ.. ఇతర రాష్ట్రాల నుంచి చేరికలకు పెద్దగా స్పందన కనిపించడం లేదు. తెలంగాణ బయట ఒక్క మహారాష్ట్రలో మాత్రం జాయినింగ్స్ పేరిట కేసీఆర్ హడావిడి చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ రెండు చేరికల సభలు నిర్వహించారు. ఫిబ్రవరి 5న నాందేడ్‌లో, మార్చి26న కాందార్ లోహాలో సభలు పెట్టారు. అక్కడ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు.

**బీఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరూ ముందుకు రావడం లేదా?**

అయితే.. మహారాష్ట్రకు దౌడు తీస్తున్న కారు.. కర్ణాటకకు ఎందుకు వెళ్లడం లేదనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికరంగా జరుగుతోంది. అక్కడ చేరడానికి ఎవరు ముందుకు రావడం లేదా? అందుకోసం కేసీఆర్ ప్రయత్నం చేయడం లేదా..? కేసిఆర్ కర్ణాటక వెళ్లకపోవడానికి మరేదైనా రీజన్ ఉందా? త్వరలో శాసనసభకు ఎన్నికలు జరిగే కర్ణాటకను వదిలేసి.. మహారాష్ట్ర పైనే కేసీఆర్ ఎందుకు ఫోకస్ చేశారన్నది.. చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే అక్కడ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. పార్టీలు ఎలక్షన్ క్యాంపైన్ స్టార్ట్ చేశాయి. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను సైతం ప్రకటిస్తున్నాయి. కానీ బీఆర్ఎస్‌లో కర్ణాటక ఎన్నికలపై చడీ చప్పుడు లేదు. ఎన్నికల గడువు దగ్గర పడుతున్నా.. కేసీఆర్ అక్కడ సభలు పెట్టడం లేదు. ఎవరిని చేర్చుకోవడం లేదు. మామూలుగా అయితే ఎవరూ పట్టించుకునేవారు కాదేమో కానీ.. తమ ఫస్ట్ టార్గెట్ కర్ణాటక అని ప్రకటించిన కేసీఆర్ మరీ ఇప్పుడెందుకు వెనక్కి తగ్గారనేది ఆసక్తి రేపుతోంది.

**ఆర్ఎస్‌తో కలిసి పనిచేసే విషయంలో యూటర్న్!**

దేవేగౌడ పార్టీ జేడీఎస్‌తో పొత్తు కన్ఫార్మ్ అయిందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తామని కేసీఆర్ గతంలో సంకేతాలు ఇచ్చారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ఏపి, తెలంగాణ కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో 50 స్థానాలు తగ్గకుండా గులాబీపార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. కర్ణాటకలోని మిగతా నియోజకవర్గాల్లో జేడీఎస్‌కు కారు పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పుకున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ అధికారిక ప్రకటన కార్యక్రమంలో కేసీఆర్ పార్టీ నేతలకు కర్ణాటకలో పోటీపై క్లారిటీ ఇచ్చారు. జేడీఎస్ అధినేత కుమార స్వామి సైతం మొదట్లో కేసీఆర్ ప్రతిపాదనకు జై కొట్టారు. బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పిలిచినప్పుడల్లా వచ్చి కేసీఆర్‌కు సపోర్ట్ చేశారు. కానీ ఆ తర్వాత బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసే విషయంలో కుమారస్వామి యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. మొదట్లో కేసీఆర్ పిలిచిన ప్రతిచిన్న కార్యక్రమానికి అటెండ్ అయిన కుమారస్వామి ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు రాకుండా హ్యాండ్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇటు వైపు చూడటం లేదు. దాంతో జేడీఎస్ సపోర్ట్‌తో కర్ణాటకలో అడుగు పెట్టాలని ఆశించిన బీఆర్ఎస్ బాస్ కేసీఆర్‌కు పరిస్థితులు కలిసి రావడం లేదన్న ప్రచారం జరుగుతోంది.

**బలం లేని బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌తో వెళ్తే బెటర్!**

గతంలో కర్ణాటకలో కాంగ్రెస్‌తో కలిసి జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ మద్దతుతో 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి కర్ణాటక సీఎంగా పనిచేశారు. తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవిని కోల్పోయారు. కర్ణాటకలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గ్రౌండ్ రియాలిటీ చూసిన తర్వాత కుమారస్వామి మనసు మార్చుకున్నట్లు టాక్. కర్ణాటకలో అసలు బలం లేని బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌తో వెళితే బెటర్ అని కుమారస్వామి ఆలోచిస్తున్నారట. కేసీఆర్ పార్టీని పోటీకి ఆహ్వానిస్తే అది బీజేపీకి మేలుచేస్తుందని అది ఇష్టం లేకే.. కర్ణాటకలో బీఆర్ఎస్ ఎంట్రీకి కుమారస్వామి ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. అందుకే హైదరాబాద్ సంస్థానంలో ఉన్న కర్ణాటక ప్రాంతంలోనూ బీఆర్ఎస్ పోటీ చేయవద్దని కేసిఆర్‌ను కుమార స్వామి కోరినట్టు సమాచారం. అందుకే కేసీఆర్ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వైపు చూడడం లేదని తెలుస్తోంది. శాసన సభ ఎన్నికల అనంతరం పార్లమెంట్ కోసం కర్ణాటకలోకి ఎంట్రీ ఇచ్చి.. అప్పుడు జేడీఎస్ పార్టీ మద్దతు కోరే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.

# మోడీని ప్రధాని అనాలంటేనే సిగ్గుగా ఉంది



- రాహుల్ సంధించిన ప్రశ్నలనే నేనూ సంధిస్తున్నా
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు..ఓ యూజ్‌లెస్ ఫెలో
- మీడియా సమావేశంలో రేణుకా చౌదరి ఫైర్

**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్) :** ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు యూజ్ లెస్ ఫెలో.. లుచ్చా గాడు. నాపై ప్రధాని మోదీ చేసిన వాఖ్యలపై లీగల్‌గా వెళ్ళే ఆలోచనలో ఉన్నాను. యూ హావ్ నో హార్ట్ మిస్టర్ మోదీ. కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఏంటో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడేవన్నీ వాస్తవాలే. రాహుల్ అడిగేవాటికి సమాధానం చెప్పాలి. షారుఖ్ ఖాన్ ముస్లిం కాబట్టే ఆయన కొడుకుపై డ్రగ్స్ అభాండాలు వేసి అదానీ విషయాలు పక్కతోవ పెట్టించారు. అదానీ, మోదీ సంబంధాలపై రాహుల్ ప్రశ్నించగానే ఆయన్ని టార్గెట్ చేశారు. రాహుల్ గాంధీకి ప్రధాని భయపడుతున్నారు. నిజాలు బయట పడుతున్నాయని రాహుల్‌పై కుట్రలు చేస్తున్నారు. మోదీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఫైనాన్షియల్ టైమ్స్‌పై పరువునష్టం దావా వేయొచ్చు కదా. మోదీ భారతదేశ కంఠాన్ని నొక్కుతున్నారు. రాహుల్ అడిగిన ప్రశ్నలనే రేణుక చౌదరిగా నేను అడుగుతున్నాను. కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదు. మాకు ఎవరూ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదని ఘాటు విమర్శలు చేశారు. మోదీని ప్రధాని అనడానికి సిగ్గుగా ఉంది. 56 ఇంచుల చెస్ట్ ఉన్నమనిషికి 70 సంవత్సరాలు చేసిన అభివృద్ధి కనిపించడం లేదా? మోదీలెవరూ ఓబీసీలు కాదు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీకి వ్యతిరేకం కాదు. డ్రెస్సులు మార్చుకునే వాళ్ళకి దేశభక్తి గురించి ఏం తెలుస్తుంది? రాజ్యాంగ విలువలు తెలియని వాళ్ళు కొత్త పార్లమెంట్ భవనాలు కట్టి ఏం లాభం? భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ బలోపేతానికి కాదు అని పేర్కొన్నారు. రాహుల్‌ను తొక్కిపెట్టినంత మాత్రాన మోడీ సచ్చీలురు కాలేరని మండిపడ్డారు. కాంగ్రెస్ పక్షాన ప్రజలు ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో గట్టి బుద్ది చెబుతారని రేణుక హెచ్చరించారు.

# ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్లు

(మొదటి పేజీ తరువాత)

జిల్లాలో బీజేపీ కార్యాలయాలు నిర్మిస్తున్నామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బీజేపీ పార్టీ కార్యాలయాలను వర్చువల్‌గా నడ్డ ప్రాంభించారు. రాష్ట్రంలో 108 కార్యాలయాల నిర్మాణం జరుగుతోందని నడ్డా అన్నారు.రాష్ట్రాల్లో సంస్థాగతంగా పార్టీని విస్తరింపజేస్తున్నామని చెప్పారు. దేశంలో ఇప్పటివరకు 500 బీజేపీ కార్యాలయాలు నిర్మించామని తెలిపారు. ఇవి కార్యాలయాలు కాదు.. సంస్కార్ కేంద్రాలని నడ్డా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లా కార్యాలయాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి బండి సంజయ్, మురళీదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ మోడీని తిడుతున్న కెటిఆర్‌ను ప్రజలు ఉరికించి కొడతారని అన్నారు. మోడీని బ్రోకర్ అంటున్న కెటిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. ప్రధాని మోడీని తిడుతూ కల్వకుంట్ల కుటుంబం టైంపాస్ పాలిటిక్స్ చేస్తోందని అన్నారు. మోడీని బ్రోకర్ అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ బ్రోకర్..కేసీఆర్ పాస్ పోర్టు బ్రోకర్ అని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీలో పేపర్ లీకై 30 లక్షల మంది భవిష్యత్ నాశనం అయితే..కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి..సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్, లిక్కర్ క్వీన్ కవిత, హ్యాపీ రావు సంతోష్, అగ్గిపెట్టె రావు హరీష్ రావులే తెలంగాణను ఏలుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో ఏ ఉప ఎన్నిక జరిగినా బీజేపీ గెలుస్తుందని...తెలంగాణలో ఖచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్టీగా బీజేపీ అవతరించిందని చెప్పారు. కొన్ని అనివార్య కారణాల వల్ల జేపీ నడ్డా తెలంగాణ పర్యటనకు రాలేదని వెల్లడించారు.

## ఇండోర్ ఘటనలో 35కు చేరిన మృతుల సంఖ్య

**ఇండోర్, మార్చి 31 (కొమురం భీమ్) :** మధ్యప్రదేశ్ రాజధాని ఇండోర్‌లో శ్రీరామనవమివేడుకల సందర్భంగా మెట్లబావి పైకప్పు కూలిన ఘటనలో మృతుల సంఖ్య 35కు చేరింది. ఇండోర్‌లోని పటేల్ నగర్‌లోని బలేశ్వర్ మహదేవ్ జులేలాల్ గుడిలో హవనం జరుగుతున్నప్పుడు ఆలయంలో ఉన్న మెట్ల బావి పైకప్పు కూలిపోయింది. పైకప్పు ఒక్కసారిగా కూలడంతో దాదాపు 50 మంది భక్తులు అందులోపడిపోయారు. దీంతో ఇప్పటివరకు 35 మంది చనిపోయారు. మరో 18 మంది గాయపడి చికిత్స పొందుతున్నారని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. 19 మందిని ప్రమాదం నుంచి రక్షించారు. ఇండోర్‌లోని మహదేశ్ జులేలాల్ ఆయంలో గురువారం జరిగిన రామనవమి ఉత్సవాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో స్థలం లేకపోవడంతో వేడుకలను చూసేందుకు కొందరు భక్తులు గుడిలో ఉన్న మెట్ల బావిపై కూర్చున్నారు. అయితే బరువు అధికమవడంతో పురాతనమైన ఆ బావి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో సుమారు 50 మంది భక్తులు అందులో పడిపోయారు.

## ఉద్యోగంలో నిత్యం ఒత్తిడి

### ఆత్మహత్య చేసుకున్న టెక్కీ

**రంగారెడ్డి, మార్చి 31 (కొమురం భీమ్) :** నగర శివారు నార్సింగి లో విషాదం చోటుచేసుకుంది. ఉద్యోగంలో ఒత్తిడి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నది. పుప్పాలగూడ లో నివాసం ఉంటున్న వినోద్ కుమార్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన గదిలో.. గురువారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వినోద్ ఉద్యోగం విషయంలో.. తను పనిచేస్తున్న సంస్థ తరచూ ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. వినోద్ స్వస్థలం గుంటూరు జిల్లాగా గుర్తించారు. హైటెక్ సిటీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు వినోద్. కంపెనీలో తీవ్ర ఒత్తిడి ఉంది. దీంతో కొన్ని రోజులుగా మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన ఉద్యోగం పోవటం ఖాయమనే అభిప్రాయానికి వచ్చాడు. దీనికితోడు ఇప్పటికే పలు సాఫ్ట్ వేర్ కంపెనీలు లేఆఫ్ లు ప్రకటిస్తుండే సరికి, వినోద్‌కు కూడా తన జాబ్ పై నమ్మకం పోయింది. ఆందోళన ఎక్కువైంది. కొంతకాలంగా డిప్రెషన్ లో ఉంటున్న వినోద్ తన గదిలో ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోయాడు. వినోద్ మరణ వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఐదేళ్ల క్రితమే వినోద్ కు పెళ్లయ్యింది. ఇప్పటివరకు తన వైవాహిక జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వినోద్ ఆత్మహత్యపై కేసు నమోదు చేసిన నార్సింగ్ పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీ అర్వింద్ కు వ్యతిరేకంగా పసుపు బోర్డు ఫ్లెక్సీలు

**నిజామాబాద్, మార్చ్ 31 (కొమురం భీమ్) :** ఇటీవలి కాలంలో ఫ్లెక్సీ వార్ సర్వసాధారణమై పోయింది. ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు తీసుకురాక పోవడంపై రైతులు కన్నెర్ర చేశారు. దీంతో వినూత్న ఫ్లెక్సీలకు తెరదీశారు. కానీ అర్వింద్‌కు వ్యతిరేకంగా వెలిసినవి మాత్రం కాస్త వినూత్నంగా ఉన్నాయి. ఈ మేరకు నిజామాబాద్ వ్యాప్తంగా ఫ్లెక్సీలు వెలిశాయి. 'పసుపు బోర్డు... ఇది మా ఎంపీగారు తెచ్చిన పసుపు బోర్డు' అని కాస్త వెటకారాన్ని యాడ్ చేసి మరీ నిజామాబాద్ అంతటా రైతులు ఫ్లెక్సీలను అంటించారు.

# కొమురం భీమ్

## సంపాదకీయం

# కర్ణాటకలో కాంగ్రెస్‌కు కలిసివచ్చేనా?

కర్నాటక ఎన్నికల నగారా మోగింది. దక్షిణాదిలో పాగా వేయలనుకుంటున్న బిజెపికి కర్నాటక ఎన్నికలు అంత సులభం కాదన్న విమర్శలు ఉన్నాయి. కర్నాటకతో పాటు రాబోయే ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లోనూ జెండా పాతాలని అనుకుంటున్నారు. జగన్, కెసిఆర్‌లపై వ్యతిరేకతే బలంగా బిజెపి పావులు కదుపుతోంది. ఇకపోతే కర్నాటకలో పరిస్థితి మాత్రం అంత సులువుగా లేదని బిజెపి నేతలు కూడా ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైతే అధికారంలో ఉన్నా మరో నెలరోజుల్లో జరిగే ఎన్నికల్లో ఆ పార్టీ తుడిచిపెట్టుకుని పోతుందన్న ప్రచారం సాగుతోంది. కర్నాటకలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్నా పెద్దగా లాభం లేదని ప్రజలు కూడా పెదవి విరుస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే విరూపాక్ష వ్యవహారమే తీసుకుంటే బిజెపి నేతల అవినీతి ఎంతగా వేళ్లూనుకుందో చెప్పవచ్చని అంటున్నారు. తాజాగా ఉన్న సమీకరణాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్‌కు మంచి అవకాశం ఉందని అంటున్నారు. ఈ క్రమంలో ఎన్నికల నాటికి కాంగ్రెస్, జెడిఎస్ కలసి నడిచినా ఆశ్చర్యం లేదని కూడా అంటున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని తలపిస్తోన్న కేసీఆర్.. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చాక కర్నాటక విషయంలో ఇప్పటికీ ఓ నిర్ణయం తీసుకోలేదు. అక్కడ పోటీ చేయడమా లేక...జెడిఎస్‌కు మద్దతు పలకడమా అన్నది కూడా తేల్చలేదు. లేదా కాంగ్రెస్, జెడిఎస్‌లు కలసి పనిచేసేలా పెద్దన్న పాత్ర పోషించడంలోనూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అలాగే కాంగ్రెస్,జెడిఎస్‌లు విడివిడిగా పోటీ చేస్తే బిజెపి లబ్ది పొందగలదని విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలో ఉమ్మడిగా పోటీ చేస్తే విజయం ఖాయమని అంటున్నారు. గత ఎన్నికల్లో ఈ పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇకపోతే బిఆర్‌ఎస్ పార్టీని దేశ వ్యాప్తంగా విస్తరించడంపై దృష్టి పెట్టిన కెసిఆర్ కర్నాటకలో ఎలాంటి వ్యూహం అనుసరించబోతున్నారో చెప్పడం లేదు. అలాగే కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో చేయాల్సినంత కృషి చేయడం లేదని కర్నాటక తెలుగు ప్రజలు కూడా అంటున్నారు. పక్క రాష్ట్రాల్లో ఇతర పార్టీల నాయకులను కారెక్కించడం విూద పెట్టిన దృష్టి కన్నా..పార్టీలను సమీకరించి కలపడంతోనే లాభం ఉంటుందని భావిస్తున్నారు. మహారాష్ట్రలో మాత్రం పార్టీలో చేరికలపై కేసీఆర్ హడావిడి చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ రెండు చేరికల సభలు నిర్వహించారు. ఫిబ్రవరి 5న నాందేడ్‌లో, మార్చి26న కాందార్ లోహాలో సభలు పెట్టారు. అక్కడ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. బిజెపిని ఓడించేందుకు కలసికట్టుగా పనిచేసే యత్నాలను ఎవరు కూడా తెరపైకి తీసుకుని రావడం లేదు. గతంలో ఇందిర హయాం లో కాంగ్రెస్‌ను గద్దె దించేందుకు ఎన్టీఆర్ అన్ని పార్టీలను సవిూకరించి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు కూడా అలాంటి వాతావరణమే ఉంది. దీనిని గుర్తించి కెసిఆర్ ప్రయత్నిస్తే ఫలితం సాధించే అవకాశం లేకపోలేదు. అలాకాదని ఎవరికి వారు పోటీ చేస్తే మళ్లీ అధికారాన్ని బిజెపి ఎగురేసుకు పోగలదని విశ్లేషకుల వాదనగా ఉంది. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆరు నెలల ముందుగానే కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల వేడి ప్రారంభ మైంది. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీవ్రమైంది. అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రత్యర్థులను విమర్శలతో తిప్పి కొట్టేందుకు చేసే ప్రయత్నాలలో బిజీగా గడిపారు. అధికార బీజేపీతో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్,జేడీఎస్ పార్టీలకు ఒకే బెంగ పట్టుకుంది. ఎన్నికలు ఒకే విడతలలో సాగితే ఎవరికి లాభం అన్న దానిపై మూడు పార్టీలు తర్జనభర్జన పడుతున్నాయి. ఈ క్రమంలో బిజెపి తనకు అనుకూలంగా ఉంటుందనే ఒకేదఫా ఎన్నికలను తీసుకుని వచ్చిందన్న ప్రచారం కూడా ఉంది. రాష్ట్రంలో గడిచిన కొన్ని దశాబ్దాల కాలంగా జరిగిన శాసనసభ ఎన్నికలు అన్నీ ఒకే విడతలో జరిగాయి. కానీ ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు నాలుగైదు విడతలకు మించి సాగడంతో రాష్ట్రంలోను మార్పు తప్పదనుకున్నారు. రాష్ట్రంలో 224 నియోజకవర్గాలు ఉన్నందున కనీసం రెండు లేదా మూడు విడతలు సాగుతాయని భావించారు. అదే జరిగితే ఏదైనా ఒక పార్టీకి అనుకూలంగా పరిస్థితి మారిపోతుందనే చర్చలు సాగాయి. ఒకానొక దశలో అధికార పార్టీకి ఎదురే ఉండదనే చర్చలు సాగాయి. మరో వైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా తమకు కలసివస్తుందని అంచనా వేసింది. అయితే అందుకు భిన్నంగా కర్నాటకలో ఒకే దఫాలో ఎన్నికల నిర్వహణ అన్నది బిజెపి తనకు అనుకూలంగా ఉండేలా చేసుకుందన్న విమర్శలు ఉన్నాయి. ఒక ప్రాంతంలో ఎన్నికల పక్రియ ముగిస్తే నాయకులందరినీ ఇతర ప్రాంతాలకు తరలించి అనుకూలం చేసుకోవచ్చనని ఆలోచించారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలనుకున్నారు. జేడీఎస్ పార్టీ మాత్రం పాత మైసూరు, బెంగళూరు ప్రాంతాల్లో రెండు సార్లు జరిగితే బాగుంటుందని ఆశించింది. కనీసం వారం రోజుల వ్యత్యాసం ఉంటే మరింత మంది ప్రజలను కలుసుకోవచ్చని నేతలు అనుకున్నారు. కానీ కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం విడుదల చేసిన షెడ్యూల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో రాజకీయ పార్టీలు కొంత ఊపిరి పీల్చుకున్నాయి. విడతలవారీ పోలింగ్ జరిగితే అగ్రనేతల సభలు పెరిగేవి, ప్రస్తుతం ఆ అవకాశం లేకుండాపోయింది. గతంలో కర్ణాటకలో కాంగ్రెస్‌తో కలిసి జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ మద్దతుతో 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి కర్ణాటక సీఎంగా పనిచేశారు. తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవిని కోల్పోయారు. కర్ణాటకలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. క్షేత్రస్థాయి పరిణామాలతో పాటు..రాహుల్‌పై సస్పెన్షన్ వేటు తరవాత కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగిందన్న భావన ఉంది. ఈ క్రమంలో ఒంటిరి పోరాటం చేయాలన్న ఆలోచపై కుమారస్వామి మనసు మార్చుకున్నట్లు ప్రచారం సాగుతోంది. కర్ణాటకలో కాంగ్రెస్‌తో కలసి వెళితే ఉమ్మడిగా అధికారం చేజిక్కించుకోవచ్చన్న ఆలోచనలో కుమారస్వామి ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ కూడా ప్రస్తుత పరిస్థితులను తనకు అనుకూలంగ ఆమార్చుకుని పాగా వేయాలని చూస్తుంది. మొత్తంగా కర్నాటకలో పోటీ తి÷-రముఖమా..బహుముఖమా అన్నది త్వరలోనే తేలనుంది.


# విలేకరులు కావలెను

సెల్ : 85220 24855

కరీంనగర్, మంచిర్యాల్, ఆదిలాబాద్, వరంగల్, సిరిసిల్ల, జగిత్యాల్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్.


# చిక్కుల్లో మాజీ అధ్యక్షుడు ట్రంప్

## పోర్న్ స్టార్‌తో సంబధాలు ధృవీకరణ



**న్యూయార్క్, మార్చి 31 (కొమురం భీమ్) :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిక్కుల్లో పడ్డారు. ఆయనపై నేరారోపణలను రుజువైనట్లు న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ధృవీకరించింది. దీంతో అమెరికా చరిత్రలోనే తొలిసారిగా ఇలా నేరారోపణలు ఎదుర్కొన్న మాజీ అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచారు. డొనాల్డ్ ట్రంప్ 2016లో ఎన్నికల ప్రచారంలో పోర్న్ స్టార్ స్టోర్మీ డానియల్స్ తో తనకున్న శారీరక సంబంధం బయటపడకుండా ఆమెకు డబ్బు చెల్లించి ఒప్పందం చేసుకున్నారని ట్రంప్ పై అభియోగాలు ఉన్నాయి. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ ఆమె 2018లో కోర్టును ఆశ్రయించింది. అయితే ట్రంప్ ఈ ఆరోపణలను అప్పట్లో కొట్టిపారేశారు. 2024లో మరోసారి అమెరికా అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోన్న తనపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అయితే పోర్న్ స్టార్ తో డబ్బు చెల్లింపులపై ట్రంప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన పర్సనల్ లాయర్ మైఖేల్ కోహెన్ తెలిపారు. ట్రంప్ అధ్యక్ష పదవిలో ఉండటంతో హైప్రొ÷ల్ కేసుగా దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాయి. తనను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని ,ఆందోళనలకు సిద్ధం కావాలని ట్రంప్ ఈ మధ్య తన అనుచరులకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే న్యూయార్క్ కోర్టు డొనాల్డ్ ట్రంప్ పై నేరారోపణలను ధృవీకరించింది. మరీ ట్రంప్ ను ఈ కేసులో అరెస్ట్ చేస్తారా? లేక విచారిస్తారా? ట్రంప్ లొంగిపోతాడా? అనేదానిపై చర్చనీయాంశంగా మారింది.

# టీఎస్ ఎంసెట్పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు




**హైదరాబాద్ మార్చ్ 31 (కొమురం భీమ్):** టీఎస్ ఎంసెట్పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. మే 7వ తేదీ నుంచి జరగాల్సిన ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలతేదీల్లో మార్పులు చేసినట్లు అధికారులు ప్రకటించారు. మే 12, 13, 14 తేదీల్లో ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 10, 11 తేదీల్లో నిర్వహించాల్సిన ఎంసెట్ అగ్రికల్చర్ పరీక్షయథాతథంగా జరగనుంది. నీట్ (టీఎస్‌పీఎస్సీపరీక్షల కారణంగా ఎంసెట్ ఇంజినీరింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

# పోలవరంపై కేంద్రం కప్పదాటు వ్యవహారం

- **గట్టిగా నిలదీయడంలో జగన్ ప్రభుత్వం విఫలం**
- **విభజన జరిగి 9 ఏళ్లు కావస్తున్న కదలని ప్రాజెక్ట్**
- **నిర్వాసితుల విషయంలో కేంద్ర, రాష్ట్రాల దోబూచులాట**



**అమరావతి, మార్చి 31 (కొమురం భీమ్) :** పోలవరానికి కేంద్రం కల్పిస్తున్న అడ్డంకులపై నిలదీసి పోరాడడంలో వైసిపి ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పోలవరంపై చంద్రబాబుపై విమర్శలకే మంత్రులు, సిఎం జగన్ ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాకాకుండా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారు. దీంతో విభజన జరిగి 9 ఏళ్లు కావస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. నిర్వాసితులకు పరిహారం దక్కలేదు. నిధులు సాధించి సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అంటిముట్ట నట్లుంటోంది. కేంద్రం వద్దకెళ్లి నిధులను దుగుతున్నాం అని చెపుతున్నా..ప్రగతి మాత్రం కనిపించడం లేదు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా చేసిన పనులకు రూ.2,600 కోట్లు కేంద్రం చెల్లించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెల్లడించగా, కేంద్రం ఇచ్చింది 828 కోట్లు మాత్రమే. కొత్త డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుంది కాబట్టి ఆలోపు అత్యవసరంగా రూ.15 వేల కోట్లివ్వండని అడగ్గా, కొత్త డిపిఆర్‌ను బుట్టదాఖలు చేశామని కేంద్రం లేఖ పంపింది. అలాగే 2005 అనంతరం 18 ఏళ్లు నిండిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదంది. కేంద్రం రాష్ట్రానికి ఈ విధంగా అన్యాయం చేస్తున్నా గట్టిగా ఒత్తిడి చేయడం లేదు. ఇది జాతీయ ప్రాజెక్టు కనుక పూర్తి చేయాల్సిన బాద్యత కేంద్రానిదే. నిర్వాసితుల పునరావాసంపై తొలిదశ, మలిదశ, అని వక్ర భాష్యాలు చెపుతున్న కేంద్రానికి రాష్ట్ర సర్కారు తీరు దారుణంఆకాక మరోటి కాదు. 2017-18 ధరలకనుగుణంగా రాష్ట్రం రూ.55 వేల కోట్లకు కొత్త డిపిఆర్ పంపగా సాంకేతిక సలహా మండలి ఆమోదిం చింది. రివైజ్డ్ కాస్ట్ కమిటీ రూ.47 వేల కోట్లకు కుదించింది. నిర్వాసితుల పునరావాసానికే రూ.30 వేల కోట్లు కావాలి. నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించాకే ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న అంతర్జాతీయ నిబంధన లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించి ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. ఎపికి జీవనాడిగా అభివర్ణించే పోలవరం జాతీయ ప్రాజెక్టుపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పూటకోమాట చెబుతూ గందరగోళం సృష్టిస్తోందని సిపిఐ నాయకుడు రామకృష్ణ ఘాటుగగా విమర్శించారు. నిర్మాణ పనులు, నిర్వాసితుల సహాయం, పునరావాసం అడుగు ముందుకు పడని దయనీయ స్థితి ఉండగా, కేంద్రం చేస్తున్న గజిబిజితో ప్రాజెక్టు మనుగడే ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. గడచిన వారం రోజుల్లో పార్లమెంట్‌లో కేంద్ర మంత్రుల ప్రకటనలు దోబూచులాడగా, నిధుల విషయమై తాజాగా ఆర్థికమంత్రిత్వశాఖ రాష్ట్ర సర్కారుకు పంపిన లేఖ మరింత అయోమయంలో పడేసిందని రామకష్ణ÷-ణ అన్నారు. పూర్తి చేసిన పనులకుగాను రూ.828 కోట్లు విడుదల చేస్తూ, ఇంకా ఇవ్వాల్సింది రూ.1,249 కోట్లేనని బాంబు పేల్చింది. 2013-14 ధరల ప్రకారం రూ.20 వేల కోట్ల అంచనాకే కట్టుబడి ఉన్నట్లు మరోమారు స్పష్టం చేసింది. సవరించిన సవివర ప్రాజెక్టు రిపోర్టు మేరకు ఇంకా కనీసం రూ.30 వేల కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగా ఆ ప్రస్తావన చేయలేదు. లోక్‌సభలో మంత్రి ప్రహ్లాద్‌సింగ్ జోషి సమాధానమిస్తూ తొలి దశలో ప్రాజెక్టు ఎత్తు 41.15 విూటర్లేనన్నారు. రాజ్యసభలో మరో మంత్రి బిశ్వేశ్వర్ తుడు జవాబు చెబుతూ గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఎత్తు 45.72 విూటర్లుగా చెప్పుకొచ్చారు. విభజన చట్టం ద్వారా జాతీయ హోదా సంతరించుకున్న ప్రాజెక్టుపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరు దాని బాధ్యతారాహిత్యాన్ని తెలుపుతుందని రామకృష్ణ మండిపడ్డారు. పోలవరాన్ని ఆది నుంచీ కేంద్రం వివాదాస్పదం చేస్తోంది. ఇరిగేషన్ కాంపొనెంట్‌నే భరిస్తాం నిర్వాసితుల విషయం తమకు సంబంధం లేదని చెప్పడం దారుణమని సిపిఐ నేత అన్నారు. ప్రతిపాదిత ఎత్తులో ప్రాజెక్టును నిర్మిస్తే 1.06 లక్షల కుటుంబాలు నిర్వాసితులవుతున్నాయి. అత్యధికులు గిరిజనులే. అంచనాలను దాటి ఎక్కువ ప్రాంతాలు కొద్దిపాటి వరదలకే మునిగాయి. పునరావాస కాలనీలు సైతం మునిగాయి. కాంటూరు లెక్కలు తప్పుల తడకలని తేలిపోయింది. ప్రభుత్వ గణాంకాల బట్టి చూసినా ఇప్పటికి 22 శాతానికే పునరావాసం పూర్తయింది. ప్రాజెక్ట్ కోసం తమ సర్వస్వం ధారపోసిన లక్షలాది మంది నిర్వాసితుల పునరావాసుల సంక్షేమాన్ని గాలికొదిలేయడం దారుణమని రామకృష్ణ అన్నారు.

# బెంగళూరులో కదిలే కారులో యువతిపై గ్యాంగ్ రేప్



**బెంగళూరు, మార్చ్ 31 (కొమురం భీమ్) :** దేశంలో నిర్భయ దిశ లాంటి చట్టాలు వచ్చినా కూడా మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు అస్సలు తగ్గడం లేదు. ఇంకా రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. బెంగళూరు వంటి ఐటీ సిటీలోనూ పట్టపగలు మిట్టమధ్యాహ్నం అత్యాచారాలు చోటు చేసుకున్నాయి. కామంధులు బరితెగించి మహిళలపై అత్యాచారాలు చేస్తూనే ఉన్నారు.తాజాగా బెంగళూరులో దారుణం జరిగింది. మహిళను బలవంతంగా తీసుకెళ్లి కదిలే కారులోనే సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బెంగళూరులో ఓ మహిళ పార్కులో ఉండగా అక్కడ నుంచి ఈడ్చుకెళ్లి కదులుతున్న కారులో నలుగురు వ్యక్తులు గ్యాంగ్ రేప్ నకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గత వారం మార్చి 25న కోరమంగళలోని నేషనల్ గేమ్స్ విలేజ్ పార్కులో బాధిత బాధిత మహిళ తన స్నేహితుడిని కలుసుకునేందుకు వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. వారిద్దరూ అర్ధరాత్రి వరకూ పార్కులోనే ఉండడంతో నిందితుల్లో ఒకరు బాధితులను ప్రశ్నించాడు. అయితే సదురు మహిళ స్నేహితుడు వెళ్లిపోగానే నిందితుడు తన మరో ముగ్గురు స్నేహితులను పిలిచి పార్క్ నుంచి మహిళను తీసుకెళ్లి తమ కారులోకి బలవంతంగా ఎక్కించారు.నలుగురు నిందితులు కారులోనే వేగంగా వెళుతూ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె ఇంటి వద్ద దించేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడంతో మహిళ బెదిరిపోయింది. చివరకు ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగుచూసింది. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. గ్యాంప్ జరగిన తర్వాత నేరుగా ఆస్పత్రికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. కేసును సీరియస్ గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని బెంగళూరు సీనియర్ పోలీస్ అధికారి సీకే బాబా తెలిపారు.

కొమురం భీమ్
Komurambheem Telugu Daily



## తన రిటైర్ మెంట్ ప్లాన్‌ను వాయిదా వేసుకున్న సోనియా గాంధీ

**న్యూఢిల్లీ, మార్చ్ 31 (కొమురం భీమ్) :**



2024 లోక్‌సభ ఎన్నికలనేపథ్యంలో యూపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తన రిటైర్ మెంట్ ప్లాన్‌ను వాయిదా వేసుకున్నారు. రాహుల్ అనర్హత అంశంపై విపక్షాలను ఏకం చేసేందుకు ఆమె తిరిగి యాక్టివ్ అయిపోయారు. 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను చేపట్టి 2004లో యూపిఏ చైర్‌పర్సన్‌గా విపక్షాలను ఏకతాటిపై నిలిపారు. నాడు ఎన్డీయే బలం 138. యూపిఏ గెలిచిన స్థానాలు 145. తమ కంటే కేవలం 7 సీట్లు తక్కువ వచ్చినా ఎన్డీయేను అధికారంలోకి రాకుండా సోనియా విజయవంతంగా అడ్డుకున్నారు. 18 ప్రాంతీయ పార్టీలను యూపిఏతో కలిసేలా చేసి కీలకంగా వ్యవహరించారు. యూపిఏ ప్రభుత్వం 2004లోనూ, 2009లోనూ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తన విదేశీయత అంశంతో దూరమై ఎన్సీపీ పేరుతో వేరుకుంపటి పెట్టుకున్న శరద్ పవార్‌నుతిరిగి తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మన్మోహన్ సింగ్‌ను(ప్రధానిని చేసి తానే చక్రం తిప్పారు. మళ్లీ ఇప్పుడు రాహుల్ అనర్హత, విపక్షాల అనైక్యత నేపథ్యంలో సోనియా తిరిగి యాక్టివ్ కావాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో ఆమె చురుకైన పాత్ర పోషించేందుకు ప్రస్తుతం సిద్ధమయ్యారు.

## పోలీసులతో అడ్డుకోవడం కాదు

## పేపర్ లీకేజీ దోషులను పట్టుకోండి

(మొదటి పేజీ తరువాత)

నిరసన తెలిపారు. వైఎస్ఆర్ టీపీ కార్యకర్తలంతా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేయడంతో టీఎస్పీఎస్సీ ఆఫీసు దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం షర్మిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్ కు తరలించారు. పేపర్ లీక్ ఘటనపై మాట్లాడిన షర్మిల.. తనేమీ క్రిమినల్ కాదని, అయినా, పోలీసులు తనకు లుక్ అవుట్ నోటీసులు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ధర్నాలు చేసుకోవడానికి కూడా స్వేచ్ఛ లేదని మండిపడ్డారు. ధర్నాలంటే.. పోలీసులు ముందే హౌజ్ అరెస్టు చేస్తున్నారని, అందుకే తను నిన్న రాత్రే ఇంటినుంచి బయటికి వచ్చినట్లు పేర్కొన్నారు. తప్పు చేయకపోయినా హోటల్ రూమ్స్‌లో తల దాచుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వైఎస్సార్టీపీ అధినేత్ర వైఎస్ షర్మిల టీఎస్‌పీఎస్సీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ శుక్రవారం ఉదయం టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి షర్మిల యత్నించారు. కార్యాలయం ముందు షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని షర్మిలను అరెస్ట్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసును సీబీఐకు అప్పగిస్తూ.. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్ షర్మిల చేపట్టిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి కార్యకర్తలతో చేరుకున్న షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించి ఆందోళన తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను షర్మిల కోరారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. టీఎస్‌పీఎస్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదని, ఈ వ్యవహారాన్ని మంత్రి కేటీఆర్ కేవలం ఇద్దరికి మాత్రమే ముడిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని షర్మిల మండిపడ్డారు. 2017 నుంచి పేపర్ లీకేజ్ జరుగుతున్న వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్.. ఈ కేసులో స్పష్టమైన ఆధారాలు సేకరించడంలో విఫలమవుతోందని విమర్శించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపైనా కేసులు పెడుతున్నారని షర్మిల మండిపడ్డారు. గతంలో అనేకమార్లు టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా షర్మిలను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేరుగా టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి యత్నించారు. టీఎస్‌పీఎస్పీ లీకేజీ వ్యవహారాన్ని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, వైఎస్సార్టీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. ఒక్కో పార్టీ ఒక్కోరంగా నిరసనలు తెలియజేస్తున్నారు. దీనిలో భాగంగా టీఎస్‌పీఎస్పీ కార్యాలయ ముట్టడికి వైఎస్సార్టీపీ పిలుపునిచ్చింది. ఇటీవల టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌కు మెమొరాండం ఇవ్వాలని షర్మిల భావించినప్పటికీ పోలీసులు అనుమతి నిరాకరించారు. రెండు స్లార్లు షర్మిలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. తాజాగా మూడోసారి పోలీసులకు తెలియజకుండా టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నాంపల్లి పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. షర్మిల ఆందోళనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.

సబ్ ఎడిటర్స్ కావలెను
సెల్ : 8522024855

## సమర్థ నాయకత్వంతోనే

# అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాత)



మన దేశంలో ప్రభుత్వ వ్యవస్థ ఐదు అంచెలుగా ఉంది. ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదు. ఎంపీటీసీలు గ్రామాలకు మండలానికి మధ్య సమన్వయకర్తగా ఉండాలి. జడ్పీటీసీలు మండలానికి, జిల్లా పరిషత్‌కు మధ్య సమన్వయకర్తగా ఉండాలి. ఐదంచెల వ్యవస్థలో ఎవరి పాత్ర ఏంటని తెలుసుకోనంత కాలం.. ప్రజాప్రతినిధులైనా, వ్యవస్థ అయినా ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లోగెలవాలనే ఆరాటంతో అనేక హామీలు ఇస్తాం. ఆ హామీలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. పంచాయతీ సెక్రటరీ పోస్టు ఖాళీ అయితే తక్షణమే భర్తీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు రాష్ట్రంలో పని చేస్తున్నారు. తెలంగాణలో గ్రామాలు ఎలా ఉన్నాయి. వారి సొంత రాష్ట్రాల్లో గ్రామాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకోండి. మాటలు మాట్లాడితే సరిపోదు. ప్రజల వద్దకు పాలన తీసుకుపోవాలనే సంకల్పం ఉండాలి. రాష్ట్ర ఏర్పాటుతోనే వికేంద్రీకరణ ఆగలేదు. అంతటితో ఆగకుండా 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చుకున్నాం. 142 మున్సిపాలిటీలు ఉన్నాయి. 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దీంతో సూక్ష్మంగా పని చేసేందుకు వీలు కలిగింది. వికేంద్రీకరణ వల్ల వేగంగా పనులు జరుగుతాయి. ఇప్పటి వరకు 79 జాతీయ అవార్డులు గెలుచుకున్నాం. గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దాయకార్ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలు ఇస్తున్న స్త్రీనిధి సమాఖ్య

- ఇతర రాష్ట్రాలు మనలను అనుసరిస్తున్నాయి
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్) :** తెలంగాణలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య అద్భుతంగా పనిచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య పదవ సర్వసభ్య సమావేశం హైదరాబాదులోని శిల్పారామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1. 59 లక్షల సంఘాలలోని 5.30 లక్షల సంఘ సభ్యులు స్త్రీ నిధి నుంచి రుణాలు పొందారని తెలిపారు. స్త్రీ నిధి రుణాల నిలువ ప్రస్తుతం రూ.5,355 కోట్లని,రుణాల నిలువలో 28.20 శాతం వృద్ధి సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాజస్థాన్ లాంటి రాష్ట్రాలు మన స్త్రీ నిధిని అమలు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ. 750 కోట్లు వడ్డీ లేని రుణాలను విడుదల చేసిందని పేర్కొన్నారు. మహిళలు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని, దీంతో ఖర్చులు తగ్గుతాయని వెల్లడించారు. అంతేకాకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేయాలన్నారు.మండల సమాఖ్య కాలపరిమితి మూడు సంవత్సరములకు పెంచాలని



అధికారులకు సూచించారు. సభ్యులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. స్త్రీ నిధి కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు అధికారులు, ఉద్యోగులకు మంత్రి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో సందీప్ కుమార్ సుల్తానియా, మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణ, స్త్రీ నిధి రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరా, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, ఏపీ మాస్ అధ్యక్షులు సీఎస్ రెడ్డి, స్త్రీ నిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, స్త్రీ నిధి ఉపాధ్యక్షులు రాఘవ దేవి, కోశాధికారి సరస్వతి, మేనేజింగ్ కమిటీ సభ్యులు, డీఆర్డీవోలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్వే లాంటి కంపెనీ యాడ్స్ నుంచి తప్పుకోండి

- మోసపూరిత కంపెనీలకు బ్రాండ్‌గా ఉండకండి
- అమితాబ్‌ను కోరిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్, మార్చి31 (కొమురం భీమ్):** మోసపూరిత కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండడం వల్ల ప్రజలు మోసపోతారని, అందువల్ల అటువంటి కంపెనీ యాడ్స్‌లో నటించవద్దని బిగ్‌బి అమితాబ్‌కు తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఆమ్వే కంపెనీ యాడ్స్‌లో అమితాబ్ నటించడంపై సజ్జన్నార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కంపెనీలు తమ ప్రొడక్ట్స్ ను అమ్ముకోవడం కోసం ప్రముఖులతో యాడ్స్ తయారు చేయిస్తారు. కోట్లు పెట్టి సెలబ్రిటీలతో యాడ్స్ తీసి సొమ్ము చేసుకుంటాయి ఈ కంపెనీలు. సెలబ్రిటీలు కూడా ఆ కంపెనీలు ఉత్పత్తి చేసే వస్తువులు, ప్రొడక్ట్స్ మంచివా, హానికరమైనవా చూడకుండా ప్రకటనల్లో నటిస్తారు. తర్వాత చిక్కుల్లో ఇరుక్కుంటారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ కూడా అమెరికాకు చెందిన ఆమ్వే కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. అయితే ఇలాంటి యాడ్స్ చేయొద్దని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అమితాబ్ కి సూచించారు. ఆమ్వే లాంటి మోసపూరిత కంపెనీలకు సహకరించొద్దని ట్విట్టర్లో అభ్యర్థించారు. దేశ సామాజిక వ్యవస్థలను దెబ్బతీస్తున్న ఇలాంటి గొలుసు కట్టు సంస్థలను ప్రమోట్ చేయొద్దని సెలబ్రిటీలకు సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఆమ్వే కంపెనీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కామ్ కు పాల్పడుతోందని ఈడీ 2022 లో ఆరోపించింది. ఆమ్వే ఆస్తులను సీజ్ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

# దోపిడీదారులు, దొంగలకు అడ్డగా టిఎస్‌పిఎస్సీ

- లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను పణంగా పెట్టారు
- విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నా చీమకుట్టినట్లు లేదు
- పూర్తిస్థాయి విచారణ జరపాలని ఇడిని కోరిన కాంగ్రెస్
- కెటిఆర్‌కు సమాచారం ఎక్కడి నుంచి వస్తోందన్న రేవంత్

**హైదరాబాద్, మార్చి 31 (కొమురం భీమ్) :** టిఎస్ పిఎస్సీ దొంగలు, దోపిడీ దారులకు అడ్డాగా మారిందని, అనర్హులను సభ్యులుగా నియమించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అడ్డంగా దోచుకుని విద్యార్థుల భవిష్యత్ దెబ్బతీసారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై కాంగ్రెస్ బృందం ఈడీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ఘటనపై ప్రభుత్వం కోర్టులో విచారణ ఎదుర్కొంటోందన్నారు. పరీక్ష పత్రాలను అమ్ముకుంటుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందని. ప్రభుత్వ పెద్దలను అమర వీరుల స్తూపం వద్ద ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2వేల మంది విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థులు చనిపోతున్న కల్వకుంట్ల కుటుంబానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, ఆధారాలు బయట పెడితే తిరిగి మామీదే కేసులు పెడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. శంకర్ లక్ష్మి నుంచి నేరం మొదలైతే ఆమెను సాక్షిగా పెట్టారని.. ప్రభుత్వ పెద్దలకు సంబంధాలు ఉన్నాయని.. దాన్ని కప్పి పెట్టడానికే సిట్‌ను నియమించారని విమర్శించారు. కావల్సిన వారిని కాపాడి దిగువ స్థాయి ఉద్యోగులను బలి పశువులు చేస్తున్నారన్నారు. ఈ కేసులో కోట్ల



రూపాయల లావాదేవీలు నగదు రూపంలో జరిగాయని, ఇందులో విదేశాల్లో ఉన్నవారితో హవాలా రూపంలో నగదు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ కొద్దిమందిని విచారించి కొందరిని వదిలేస్తోందని, అందరినీ విచారించాలని ఈడీకి ఫిర్యాదు చేశామన్నారు. ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో మంత్రి కేటీఆర్ చెప్పారని.. రహస్య సమాచారం ఆయనకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అధికారులు ఇవ్వలేదనీ చెబుతున్నారు.. మరి దొంగలు ఇచ్చారా? ఆ దొంగలకు కేటీఆర్‌కు సంబంధం ఏంటి? అని నిలదీశారు. విచారణను మంత్రి కేటీఆర్ నియంత్రిస్తున్నారని, మంత్రి చెప్పిందే సిట్ అధికారులు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనిపై విచారణ జరపాలని ఈడీని కోరామన్నారు. అసలు మంత్రి కేటీఆర్‌కు పరువు ఉందా? అని ప్రశ్నించారు. దమ్ముంటే కేసును సిబిఐ, ఈడీకి సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రశ్నిస్తారని జయలలిత, సుబ్రమణ్య స్వామి కేసులో కోర్టు చెప్పిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. దీనిపై పోరు ఉధృతం చేయాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇడికి ఫిర్యాదు చేశారు. పేపర్ లీకేజీ పై దర్యాప్తు చేయాలని కోరారు. ఈ క్రమంలోనే శనివారం ఏసీబీకి, సీబీఐకి సైతం రేవంత్ ఫిర్యాదు చేయనున్నారు. అలాగే ఏప్రిల్ 3న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. దీనికి ముందు రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల్లో ప్రచారం చేస్తానన్నారు. బెంగళూరుతో పాటు తెలుగు వారుండే ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తరుఫున ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ఏప్రిల్ 20 నుంచి మే 10 వ తేదీ వరకు తాను కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని రేవంత్ స్పష్టం చేశారు.

## రామగుండం అభివృద్ధి ప్రధాన
# ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**అంతర్గాం, మార్చ్ 31 (కొమురం భీమ్) :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయించిన సందర్భంగా శుక్రవారం అంతర్గాం ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకుంటి చందర్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం అంతర్గాం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నారాయణ సర్పంచులు ధర్మాజీ కృష్ణ, సతీష్ ధర్ని రాజేష్, బాధరవేణి స్వామి, కొల్లూరి సత్య సతీష్, గంగాధర్ దేవమ్మ రాములు, సందేల దివ్య మల్లేష్, గ్రామాల అధ్యక్షులు బరపటి చోక్కయ్య, సముద్రాల రమణయ్య, నక్క జితేందర్, సమ్మక్క సారలమ్మ చైర్మన్ గిట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచులు గంగాధర్ శ్రీనివాస్ భూపెల్లి రాజేష్ నియర్ నాయకులు ఎలుక కొమురయ్య గోనే తిరుపతి మగిడి శ్రీను గొనె కుర్ర శ్రీనివాస్ గోల్లూరి పురుషోత్తం రాజయ్య సమ్మయ్య సారయ్య తదితరులు పాల్గొన్నారు.

---


## ఇఫ్తార్ విందుకు హాజరైన
# మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్



**రామగుండం, మార్చ్ 31 (కొమురం భీమ్) :**
అక్తర్ పాషా అద్వర్యంలో నిర్వహించిన 1 డివిజన్, హౌసింగ్ బోర్డు, రామగుండం లో జరిగిన ఇఫ్తార్ విందుకి ముఖ్య అతిథిగా హజరైన డీసీసీ అధ్యక్షులు, రామగుండము నియోజక వర్గ ఇంచార్జి మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్. అనంతరం రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... ఇది పవిత్రమైన ఉపవాస దీక్ష కాలం, ఆ అల్లా దృష్టిలో పేద, ధనిక అనే తేడా లేకుండా అందరు సమానమే అని ఒకరికొకరు గౌరవించు కోవాలి అని అల్లా దృష్టిలో అందరు సమానమే నని ప్రతి ముస్లిం సోదరుణ్ణి మనస్ఫూర్తిగా అలయ్ బలయ్ తీసుకుని వారికి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇదునూరి హరిప్రసాద్ మైనార్టీ నాయకులు అక్తర్ పాషా, షేక్ సాబీర్,పొన్ను,హైమధ్ పాషా, అలీం భాయ్, వాజిద్, అజాం అబ్బు, చోటు భాయ్, ప్రేమ్, బొద్దుల శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# అవయవ దానంతో ఆదర్శం



**గోదావరిఖని, మార్చి 31 (కొమురం భీమ్) :**
ఆదర్శ నిర్ణయం పదవి విరమణ రోజు అవయవ దేహ దానం కు అంగీకారం సింగరేణి ఓసిపి 1లో ఆపరేటర్ గా పనిచేసే వేముల రాజయ్య శుక్రవారం పదవి విరమణ సందర్భంగా స్ఫూర్తి దాయకమైన నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం నేత్ర అవయవ శరీర దానం కు ముందుకు వచ్చి సదాశయ ఫౌండేషన్ కు అంగీకారపత్రం అందించారు. దీనిని పురస్కరించుకొని ఈ రోజు టిజిబికేస్ ప్రదానకార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,ఓసిపి 1పిఓ రాధకృష్ణ, ఎస్ఎంఎస్ ప్లాంట్ పి ఓ రమేష్, పిఈ శ్రీనివాస్ మేనేజర్ ఉదయ్వారిజన్ చేతుల మీదుగా సదాశయప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందనపత్రం అందించారు. సమాజ హితం కోరి వైద్య విద్యార్థుల పరిశోదనకు దేహ దానం కు ముందుకు రావడం అభినందనియమన్నారు. ఇంతకు పూర్వం 2012లోనే వారి కూతురు స్నేహ సిఏ అల్ ఇండియా టాప్ ర్యాంక్ వచ్చిన సందర్భంగా దేహదానం కు ముందుకు వచ్చి అంగీకారపత్రం అందించారు . వీరిని సదాశయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ఓసి-1 పర్సనల్ మేనేజర్ సునీల్, పిట్ సెక్రటరీ వేగొలపు మల్లయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

---

## ఏప్రిల్ 3 లోపు రైతుల వారీగా
# పంట నష్టం వివరాలు సమర్పించాలి

- 33% పైగా నష్టపోయిన పంట వివరాలు పకడ్బందీగా నమోదు
- ప్రతి ఎకరాకు 10 వేల చొప్పున నష్ట పరిహారం అందజేత
- కౌలు రైతులను గుర్తించి వారి బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి, మార్చి 31 (కొమురం భీమ్) :**
జిల్లాలో భారీ వర్షాలు, రాళ్ల వాన కారణంగా నష్టపోయిన పంట వివరాలు రైతుల వారీగా ఏప్రిల్ 3 లోపు సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంట నష్ట వివరాలు సేకరణకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సమీక్షించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, రాళ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించా రని, మన జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం 6911 ఎకరాలలో భారీ వర్షానికి, రాళ్ల వానకు పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల వారీగా పంట నష్టం అంచనాలను రూపొందించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 33% కంటే అధికంగా నష్టపోయిన పంట పొలాలను గుర్తించాలని, పంట నష్టం అంచనా వేయ డంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సంపూర్ణ బాధ్యత వహించాలని, ప్రతి మండల, క్లస్టర్ స్థాయిలలో జిల్లా స్థాయి అధికారులు పంట నష్ట వివరాలు పర్యవేక్షించాలని, సంపూర్ణ



వివరాలతో కూడిన నివేదికను హార్డ్, సాఫ్ట్ కాపీ లు ఏప్రిల్ 3 లోపు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పట్టాదార్ రైతులతో పాటు కౌలు రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని నిర్ణయించిందని, పంట నష్ట వివరాలు సేకరించే సమయంలో అక్కడ ఎవరైనా కౌలు చేస్తున్నారో పరిశీలించాలని, పొలం కౌలులో ఉన్నట్లయితే కౌలు రైతుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఆసక్తిగల రంగం వైపు అడుగులు వేయాలి

- ఆ రంగంలో మీరే నెంబర్ వన్ కావాలి
- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, మార్చి 31 (కొమురం భీమ్) :**
యువత తమకు ఆసక్తి గల రంగం వైపు అడుగులు వేసినప్పుడే అభివృద్ధి చెందుతారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక అడ్డగుంటపల్లిలోని ఎన్ఎన్ బంక్వెట్ హాల్లో ఏర్పాటుచేసిన 'ఏమైపోవాలనే!' పాట రిలీజింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రామగుండం యువత అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని, అందులో భాగంగానే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నానన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కళాకారులకు పుట్టినిల్లని, ఎంతోమంది వెండితెర మీద,



బుల్లితెరమీద తమ ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, కార్యక్రమ నిర్వాహకులు సురేష్, విన్నీ, రమేష్, నాయకులు దాసరి ఎల్లయ్య, మైస రాజేష్, సింహాచలం రత్నాకర్, దొమ్మేటి వాసు, మేకల అబ్బాస్, ఇరుగురాల శ్రావణ్, సందీప్, రాము తదితరులు పాల్గొన్నారు.

---

## దాడిలో తీవ్ర గాయాల పాలైన శ్రీను ను పరామర్శించిన పొంగులేటి



**కామేపల్లి, మార్చి 31 (కొమురం భీమ్) :**
పండితాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవం అనంతరం జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులపై దాదాపు 50 మంది దుండగులుఉద్దేశపూర్వకంగా రాళ్లతో దాడి చేయడం వలన ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తులకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడి హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్న మొగిలి శ్రీను ను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పరామర్శించి, మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, సామరస్యంగా, శాంతియుతంగా జరుగుతున్న శోభాయాత్ర కార్యక్రమంను చూసి ఓర్వలేని కొంతమంది దుండగులు ఊరేగింపు ను చెదరగొట్టాలని, వృద్ధులు మహిళలు అని చూడకుండా రాళ్లతో దాడి చేసి గాయపరచడం వారి దుర్మార్గపు చర్యకు పరాకాష్ట అని దీనిపై పోలీసులు స్పందించి తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు గ్రామంలో శాంతియుతంగా ఉండాలని గ్రామ ప్రజల్ని మల్లిబాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో చల్ల నాగరాజు, బాధావత్ నాగరాజు, భూక్యా రవి, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక కొమురం భీమ్ ప్రకటనలు
మీ బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల శుభకార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలుపుటకై...
అతి తక్కువ ధరలలో ప్రకటనలను మీకు అందిస్తున్నాము
4 లైన్ల క్లాసిఫైడ్‌కు కేవలం రూ. 50 మాత్రమే
వివరాలకు సంప్రదించండి...
8522024855, 9493580051, 9849639775

---

## యువత మంచి చదువులు చదివి
# అభివృద్ధి మార్గం వైపు అడుగులు వేయాలి



**మంచిర్యాల్, మార్చి 31 (కొమురం భీమ్) :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల సబ్ డివిజన్ పరిధి జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లి నగర్ గ్రామంలో జన్నారం పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా లిపోలీస్ మీకోసంలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్., (డిఐజి), మంచిర్యాల డీసీపీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్., లు ముఖ్య అతిథులు గా హాజరైనారు.వీరికి సంప్రదాయా నృత్యం, డప్పు చప్పుళ్ల నడుమ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం సందర్భంగా ఈరోజు మారు మూల గ్రామలైన అల్లి నగర్, దొంగపల్లి, మల్యాల, బొమ్మేనా, పైడి పల్లి గ్రామంలకి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఒక మంచి కొరకు పోలీస్ శాఖ తరుపున

## ఎటువంటి సహాయం కోసమైనా పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు



ఒక మంచి ఉద్దేశంతో ఈరోజు పోలీస్ మీకోసం కార్యక్రమం ద్వారా ఇక్కడికి రావడం జరిగింది అని ఈ గ్రామం లో చాలా మంది చదువుకొనే యువతీ యువకులు ఉన్నారు. మంచిగా చదువుకొవడానికి, ప్రభుత్వం ఉద్యోగం లేదా ఏదైనా మంచి ప్రవేట్ ఉద్యోగం సాధించడానికి పోలీస్ తరుపున మీకు కావలసిన సహాయ సహకారం అందిస్తామని ఉపాధికి సంబంధించి ఎటువంటి వాటిలోనైనా రాణించి సమాజంలో తమ గ్రామం అభివృద్ధి వైపు పయనించేలా కృషి చేయాలని సీపీ గారు తెలిపారు. ఈ ప్రాంతం లోని పిల్లలు పెద్ద స్థాయిలో బయటికి వెళ్లాలి మంచి ఉద్యోగంతో ముందుకు ఎదగాలి అన్నారు. ఊరిలో ఉన్నటువంటి ముఖ్యంగా యూత్ పిల్లలు చదువుతున్నారు వాళ్ళందరికీ కూడా మా పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారు ఉద్యోగ పరంగా వాళ్ళకి కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ చదువుకోవడానికి వాళ్ళకి అవసరం ఉన్నటు వంటి సహాయం చేస్తాం కోచింగ్ సెంటర్ లో జాయిన్ చేయించడం వాళ్లకి కోచింగ్ మెటీరియల్ తెప్పించడం జరుగుతుంది. పోలీస్ తరుపున సహాయ మీకేం కావాలో తెలియచేయాలనీ తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున మమ్మల్ని మీరందరూ కూడా ఒక కుటుంబ సభ్యులుగా చూసుకొని మీకు అవసరం ఉన్నటువంటి సహాయం మా మమ్మల్ని అడగాలి అన్నారు. మంచి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం సాదించాలి . మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం తరుపున చాలా పథకాలు అమలు చేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టి కి తీసుకువస్తే సంబందించిన ప్రభుత్వ శాఖల వారి తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. గ్రామంలోని 300 మంది మహిళలకు చీరలను, యువకులకు వాలీ బాల్ కిట్స్ అందచేయడం జరిగింది. వారికి భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇక్కడ స్కూల్ కి వెళ్లే చిన్న పిల్లలకు షూస్, చెప్పులు లేకుండా ఉండడం గమనించిన సీపీ మేడమ్ రెండు రోజులలో వారికి షూస్, చెప్పులు పంపిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, లక్షెట్టిపేట సీఐ కృష్ణ రెడ్డి, జన్నారం ఎస్సై సతీష్ , సర్పంచ్, ఎంపిపి, గ్రామ పటేల్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహనా ఉండాలి

- కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- ప్రతి నెల 30న పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ
- పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి




**మంచిర్యాల్, మార్చి 31 (కొమురం భీమ్) :** రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల 30 వ తేదిన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి నెల మొదటి 3 వారాల్లో పోలీస్ అధికారులు గ్రామాల సందర్శించి, నెల చివరన 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత, వినియోగించే విదానం ల గురించి, పిఓపి (పోక్సో చట్టం), పిఆర్ఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని సీపీ తెలిపారు.

# దశాబ్దాల ప్రజల సాకరం చేసా

- సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ కు జీ.వో 76
- ఆరోగ్య భరోసాగా.. మెడికల్ కళాశాల
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**రామగుండం, మార్చి 31 (కొమురం భీమ్) :** దశాబ్దాల కాలంగా ప్రజల కళను సాకరం చేసా... సింగరేణి స్థలాల్లో నివాసాల క్రమబద్ధీకరణ కోసం సిఎం కేసీఆర్కి విన్నవించి జీ.వో 76 అమలు చేయుంచామనీ సింగరేణి స్థలాల్లో నివాసంను ఏర్పాటు చేసుకున్న ప్రజలందరికీ జీ.ఓ నం.76 ద్వారా పట్టాలను అందజేస్తున్నట్టు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సింగరేణి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ లబ్ధిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల కాలం పాటు ప్రభుత్వ స్థలాలు నివసించిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని అసెంబ్లీలో ప్రస్తావించానని, ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా జీవో నెంబర్ 76 ద్వారా పట్టాల పంపిణీకి ప్రణాళికలు రూపొందించారన్నారు. రాబోయే కాలంలో సొంత స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పేరిట ఇల్లు నిర్మించుకునేందుక రూ. మూడు లక్షలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజల ఆదరణను చూరగొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, తహసిల్దార్ జాహిద్ పాషా కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాధే అంజలి దేవి, నాయకులు కలువల సంజీవ్ జిట్టవేణి ప్రశాంత్, నూతి తిరుపతి, అడప శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, కొర్రి ఓదెలు, కెక్కర్ల సతీష్, బాసంపల్లి జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండ

- కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ
- బీజేపీకి ఓటేస్తే రాష్ట్రం అధోగతి
- రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్
- ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**గోదావరిఖని, మార్చి 31 (కొమురం భీమ్) :** సమైక్య పాలనలో వివక్షతకు గురైన తెలంగాణ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో ఎత్తుకు ఎదిగిందని, ఈ తరుణంలో బీజేపీ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరానగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కార్పొరేటర్ సరోజన భర్త, మున్సిపల్ సివిల్ కాంట్రాక్టర్ గడ్డి కనకయ్యకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ ముఖ్యమంత్రి కెసిఆర్ సందేశంను చదివి, వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి కొండంత అండని, కలిసికట్టుగా బీఆర్ఎస్ను కాపాడుకోవాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే చందర్ పిలుపునిచ్చారు. బీజేపీ మతతత్వపార్టీ అని.. ఆ పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతుందని గుర్తు చేశారు. అలాంటి పార్టీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమం వైపు అడుగులు పడ్డాయన్నారు. అందరూ కలిసిమెలిసి ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసేందుకు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు టూరిస్టుల్లా వచ్చి, అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వారి ఉనికిని కాపాడుకోవడానికి అప్పుడప్పుడు ప్రెస్మీట్లు పెడతారని.. దీనిని బట్టి వారికి ప్రజలపై ఎంత మమకారం ఉందో తెలిసిపోతుందన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. ప్రపంచంలోనే రైతులకు తెలంగాణ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. పేదింటి ఆడపడుచులను ఆదుకోవడానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆసరాతో వృద్ధులకు, వితంతువులకు చేయూతనిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని.. దేశ ప్రజలందరూ సంతోషంగా ఉండాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు ఊరికి ఒక చేతి పంపే దిక్కుగా ఉండేదని.. మిషన్ భగీరథ పథకం రాకతో నీటిగోస తీరి ఇంటింటికీ నల్లా ఏర్పాటు చేశారన్నారు. కేంద్రప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. బీజేపీ విధానాలతో సామాన్యుని బతుకు ఆగమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ 'బీజేపీకో హటావో..గరీబ్ కో బచావో" అని నినదించారు. రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 24గంటలు వైద్య చికిత్స అందుబాటులో ఉంటుందని, ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రామగుండం నియోజకవర్గంలో సుమారుగా 26వేల మందికి పెన్షన్లను అందించడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మద్దతు తెలిపి, ఓటేసి ఆయన రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే చందర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చందర్కి కార్పొరేటర్ మేకల సదానందం ఆత్మీయంగా గొర్రె పిల్లను అందచేసి ఘనంగా సత్కరించారు. అంతకుముందు స్థానిక కళ్యాణ్ నగర్ లో ముఖ్యమంత్రి కెసిఆర్ గారి చిత్రపటానికి పాలతో అభిషేకించి, కళ్యాణ్ నగర్ నుండి కార్యక్రమ నిర్వహణ స్థలి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గౌతమి నగర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మేకల పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, కార్పొరేటర్లు జంగంపల్లి సరోజన, మేకల సదానందం యాదవ్, నీలం పద్మా-గణేష్, జెట్టి జ్యోతి-రమేష్, నాయకులు పిటి స్వామి, తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతీ, నూతి తిరుపతి, పొన్నం లక్ష్మణ్ గౌడ్, కలువల సంజీవ్, బెంద్రం రాజిరెడ్డి, బెందె నాగభూషణం గౌడ్, సింహాచలం రత్నాకర్, మోహిద్ సన్నీ, చిలుముల నాగరాజు, బయ్యపు ప్రభంజన రెడ్డి, ఓదెల రవి, దాసరి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, రాము, హరీష్, సిద్దప్ప, జానకి, శాంతలక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్వహించు పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



- 7937 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు
- జిల్లాలో 47 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలి
- పరీక్షలకు సంబంధించిన ఏమైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే కంట్రోల్ రూమ్ సెల్ నంబర్ 86398-62145 కు తెలపాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి, మార్చి 31 (కొమురం భీమ్) :** ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ పదవ తరగతి పరీక్షలకు చేసిన ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలో 7937 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ, వారి కోసం 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. వేసవి దృష్ట్యా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందం అవసరమైన మందులతో సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, ప్రశ్న పత్రాల తరలింపులో అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు. పదవ తరగతికి గతంలో 11 పరీక్షలు ఉన్నాయని, ప్రస్తుతం వాటిని 6 పరీక్షలకు కుదించారని, దీని పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు bse.telangana. gov.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలుకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్ తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు.పదవ తరగతి పరీక్షల కోసం జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యలు, సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 8639862145 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

# సోమారపు లావణ్య అరుణ్‌ల ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ నమోదు

**జ్యోతినగర్, మార్చి 31 (కొమురం భీమ్) :** స్థానిక 39 వ డివిజన్ ప్రగతి నగర్ లో బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ కార్డు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద ఆయుష్మాన్ భారత్ కార్డు వర్తిస్తుందని వారికి అనారోగ్యం కారణంగా 5 లక్షల వరకు కూడా ఫ్రీ చికిత్స పొందవచ్చు అని మరియు ప్రతి ఒక్కరు నమోదు చేసుకొని ఆరోగ్య భద్రత



కల్పించుకోవాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీనివాస్,మునిచందర్, రాజమణి, సాయిలత, కొమ్మురాజు పద్మ, సబిత, సమ్మక్క, గంగమ్మ, స్వరూప, రాజేశ్వరి, లక్ష్మి, పుష్ప, సారమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బ్రిడ్జి కోర్సు పరీక్షకు (695) మంది హాజరు

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, మార్చి 31 (కొమురం భీమ్) :** జిల్లాలో ఇంటర్ బ్రిడ్జి కోర్సు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, శుక్రవారం రోజున ఇంటర్ జనరల్ బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్-1, వొకేషనల్ బ్రిడ్జి కోర్సు ఫిజికల్ సైన్స్ పేపర్-1 పరీక్ష జరగగా (695)మంది పరీక్షకు హాజరు కాగా,(76) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శుక్రవారం 10 పరీక్షా కేంద్రాల్లో బ్రిడ్జి కోర్సు సంబంధించి జనరల్, వొకేషనల్ కలిపి (771) మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు ఒకరు పరీక్ష రాయాల్సి ఉండగా, గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (770) మందికి గాను (695) మంది హాజరు కాగా (75) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఈ రోజు 90.14 శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ కార్పోరేషన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు నజీమొద్దీన్



**గోదావరిఖని, మార్చి 31 (కొమురం భీమ్) :** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 40వ డివిజన్ మైనారిటీ విభాగం అధ్యక్షులుగా మహ్మద్ సాజిద్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అబ్దుల్ వోకీద్ లను నియమించిన రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు నజీమొద్దీన్ వారి నియామక పత్రాలను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధూళికట్ట సతీష్, సీనియర్ నాయకులు మాదరబోయిన రవి కుమార్, వీరబోయిన రవి యాదవ్, గడ్డం శేఖర్, కార్పొరేటర్ ఎండీ ముస్తఫా, తాల్లపెల్లి యుగేందర్, గట్ల రమేష్, సుతారీ లక్ష్మన్ బాబు, నాజీమ్, కుంట సది, అనుమ సత్యనారాయణ తదితులున్నారు.

# రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రాల ప్లేస్ భర్తీ

## అభిషేక్ పోరెల్, సందీప్ వారియర్లను చేర్చుకున్న జట్లు

**న్యూఢిల్లీ :** గాయాల కారణంగా ఐపీఎల్‌కు దూరమైన ఢిల్లీ కేపిటల్స్, ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్లు రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రాల స్థానంలో కొత్త ఆటగాళ్లు వచ్చేశారు. పంత్ స్థానాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీ అభిషేక్ పోరెల్ తో భర్తీ చేయగా, బుమ్రా స్థానంలో సందీప్ వారియర్ ను ముంబై చేర్చుకుంది. పంత్, బుమ్రా ఇద్దరూ ఐపీఎల్‌కు దూరమైన విషయం చాలా కాలం క్రితమే తెలిసినప్పటికీ ఆగమేఘాల మీద ఎవరినో ఒకరిని తీసుకోకుండా ఇరు జట్లు ఆచితూచి వ్యవహరించాయి. తమను తాము నిరూపించుకున్న ఇద్దరు ఆటగాళ్లను ఎంచుకున్నాయి. గతేడాది డిసెంబరు 30న రూర్కీ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషభ్ పంత్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా చాలా





కాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆసియా కప్‌తోపాటు టీ20 ప్రపంచకప్‌లో కూడా బుమ్రా ఆడలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ అయిన పోరెల్ బెంగాల్ తరపున 16 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లతోపాటు 3 లిస్ట్-ఎ మ్యాచ్‌లు, అన్నే సంఖ్యలో టీ20లు ఆడాడు. సందీప్ వారియర్ భారత జట్టు తరపున 68 టీ20లు ఆడాడు. 62 వికెట్లు తీసుకున్నాడు. గతంలో కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరకు ప్రాతినిధ్యం వహించాడు. 5 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. పోరెల్‌ను ఢిల్లీ రూ. 20 లక్షలకు తీసుకోగా, సందీప్ వారియర్‌ను ముంబై రూ. 50 లక్షలకు తీసుకుంది. ముంబై ఇండియన్స్ ఏప్రిల్ 2న చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరుతో తొలి మ్యాచ్‌లో తలపడుతుంది. 29 ఏళ్ల బుమ్రా ఈ ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్‌తో వెన్నుకు ఆపరేషన్ చేయించుకున్నాడు. ఫలితంగా ఐపీఎల్‌తోపాటు ఈ ఏడాది జూన్‌లో ఆస్ట్రేలియాతో జరగనున్న ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా దూరమ య్యాడు. అయితే, ఈ ఏడాది అక్టోబరు- నవంబరులో జరగనున్న వన్డే ప్రపంచకప్‌కు మాత్రం బుమ్రా అందుబాటులో ఉంటాడని సమాచారం.






# అట్టహాసంగా ఐపిఎల్ ఆరంభ వేడుకలు



## ఆడిపాడిన తమన్నా, రష్మిక
## పాటలతో మోరెత్తించిన అరిజిత్ సింగ్

**అహ్మదాబాద్ :** ఐపీఎల్-2023 వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గాయకుడు అరిజిత్ సింగ్ తన గానంతో తొలుత ప్రేక్షకులను మైమరపించగా, ప్రముఖ హీరోయిన్లు తమన్నా భాటియా, రష్మిక మందన్న తెలుగు పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తమన్నా తొలుత పుష్ప సినిమాలోని 'ఊ.. అంటావా.. 'పాటకు స్టెప్పులేయగా, ఆ తర్వాత వచ్చిన రష్మిక.. 'రారా సామీ.. ' అని పాట, 'శ్రీ వల్లి..' గంగూబాయి సినిమాలోని 'డోలీనా..', ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో 'నాటు నాటు..'పాటకు డ్యాన్స్ చేసి ఆడియన్స్‌ను మత్తులో ముంచెత్తింది. 'నాటునాటు..' పాటతో ప్రదర్శన ముగిసింది. అరిజిత్ సింగ్ పాటలకు, తమన్నా, రష్మిక డ్యాన్సులకు స్టేడియంలోని వేలాదిమంది ప్రేక్షకులు తమనుతాము మైమరిపోయారు. ప్రదర్శన అనంతరం గుజరాత్ టైటాన్స్-చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్ మొదలుకాబోతున్నట్టు ప్రెజెంటర్ మందిరా బేడీ ప్రకటించారు. ఇరు జట్ల కెప్టెన్లు మహేంద్రసింగ్ ధోనీ, హార్దిక్ పాండ్యాలను వేదికపైకి పిలిచారు. వారిద్దరూ వేదికపైనున్న బీసీసీఐ కార్యదర్శి జే షా, రోజర్ బిన్నీ, రష్మిక, తమన్నా, అరిజిత్ సింగ్‌లను పరిచయం చేసుకున్నారు.



# 5వేల పరుగల రికార్డుకు చేరువలో ధోనీ

**అహ్మదాబాద్ :** మహేంద్రసింగ్ ధోనీ.. క్రికెట్‌లో ఆ పేరే ఒక వైబ్రేషన్. టీమిండియా విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా ఘనత సాధించిన ఈ మాజీ క్రికెటర్ తన పేరున లెక్కనేనన్ని రికార్డులు రాసుకున్నాడు. ఐపీఎల్ లోనూ అతడికి ఘనతమైన చరిత్ర ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గానూ జట్టుకు టైటిళ్లు అందించి పెట్టాడు. మరో రికార్డును కొల్లగొట్టేందుకు సిద్ధమవుతున్నాడు. 2008లో ఐపీఎల్ మొదలైనప్పటి నుంచి ప్రతి మ్యాచ్ ఆడుతున్న ధోనీ 5 వేల పరుగులకు చేరువగా ఉన్నాడు. ప్రస్తుతం 4,978 పరుగులతో ఉన్న ధోనీ మరో 22 పరుగులు సాధిస్తే ఐపీఎల్‌లో 5 వేల పరుగులు సాధించిన ఏడో క్రికెటర్‌గా రికార్డులకెక్కుతాడు. ఈ జాబితాలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు

### మరో 22 పరుగులు సాధిస్తే చాలు

మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ 6624 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. శిఖర్ ధావన్, డేవిడ్ వార్నర్, రోహిత్ శర్మ, సురేశ్ రైనా, ఏబీ డివిలియర్స్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గుజరాత్‌తో మ్యాచ్‌కు ముందు ధోనీ ఫిట్‌నెస్‌పై కొంత ఆందోళన నెలకొంది. ప్రాక్టీస్ సెషన్‌లో స్వల్ప గాయం కావడంతో నేటి మ్యాచ్‌లో ధోనీ ఆడతాడో, లేదోనన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, అందోళన చెందాల్సిన పనిలేదని, అది చిన్న గాయమేనని, ఆరంభ మ్యాచ్‌లో ఆడతాడని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ సీఈవో కాశీ విశ్వనాథ్ స్పష్టం చేయడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## అరవింద్ కేజీవ్రాల్‌కు
# గుజరాత్ హైకోర్టు షాక్

- మోడీ విద్యార్హతు ఎందుకని ప్రశ్న

**న్యూఢిల్లీ, మార్చి 31 (కొమురం భీమ్) :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు గుజరాత్ హైకోర్టు షాకిచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్హతలకు సంబంధించి డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ సర్టిఫికెట్లను బయటకు చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రధాని విద్యార్హతల వివరాలు అడుగుతూ కోర్టును ఆశ్రయించిన అరవింద్ కేజీవ్రాల్ కు రూ.25 వేల జరిమానా విధించింది. ప్రధాన మంత్రి కార్యాలయం అలాంటి వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్హతల వివరాలను చెప్పాలంటూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు కేజీవ్రాల్ పై అసహనం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి కార్యాలయం ప్రధాని మోడీ విద్యార్హత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ద్వారా మోడీ విద్యార్హతల వివరాలు తెలపాలన్న కేజీవ్రాల్ పిటిషన్‌ను కొట్టి వేస్తూ ఈ తీర్పుచెప్పింది. కేజీవ్రాల్ కు గుజరాత్ హైకోర్టు మొట్టికాయలు




వేసింది. అసలు ఇది అనవసరం అని కొట్టిపారేసింది. ఈ పిటిషన్ వేసిన అరవింద్ కేజీవ్రాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ జరిమానాను గుజరాత్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. నిజానికి 2016లోనే సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్..గుజరాత్ యూనివర్సిటీకి అప్పట్లోనే పలు సూచనలు చేసింది. గుజరాత్ హైకోర్టు తీర్పుపై అరవింద్ కేజీవ్రాల్ స్పందించారు. ప్రధాని మోడీ ఏం చదువుకున్నాడో తెలుసుకోవడం తప్పేలా అవుతుందంటూ చెప్పుకొచ్చారు. మోడీ విద్యార్హతలు చెప్పడానికి పీఎంవోకు ఏంటీ సమస్యా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఏం చదువుకున్నారో తెలుసుకోవద్దా అని నిలదీశారు. మోడీ విద్యార్హతలు అడిగితే జరిమానా వేస్తారా...అని అడిగారు.

# అధికార మదంలో ఉన్న జగన్

- యువగళం దెబ్బకు వణుకు
- ఒంటరిగా పోటీచేయాలంటూ సవాళ్లు
- పాదయాత్రలో లోకేశ్ విసుర్లు

**శ్రీసత్యసాయి, మార్చి 31 (కొమురం భీమ్) :** జగన్ అధికార మదంలో ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం దెబ్బకు తమను ఒంటరిగా పోటీ చేయమని జగన్ అడుక్కుంటున్నారని నారా లోకేష్ మండిపడ్డారు. తాను ప్రజల మధ్యన పాదయాత్ర చేస్తుంటే.. జగన్ పరదాల మధ్య యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. సింగడు అద్దంకి వెళ్లాడు వచ్చాడని, అలాగే జగన్ ఢిల్లీ వెళ్లాడు వచ్చాడని, ఇంత మంది ఎంపీలను పెట్టుకుని జగన్ ఏం పీకారని లోకేష్ ప్రశ్నించారు. జగన్ అధికార మదంలో ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలే మంచి గుండు కొట్టారని విమర్శించారు. జగన్ పని అయిపోయిందని.. వచ్చేది చంద్రబాబు ప్రభుత్వమే అని లోకేష్ జోస్యం చెప్పారు. బంగారు మనసున్న వారు రాప్తాడు వాసులని, ఫ్యాక్షనిజాన్ని నియంత్రించి.. మహిళలకు భద్రత కల్పించింది పరిటాల రవినే అని అన్నారు. పరిటాల రవిని గొప్ప నాయకుడిని చేసింది రాప్తాడు అని లోకేష్ గుర్తు చేశారు.



యువగళం పాదయాత్ర 56వ రోజుకు చేరుకుంది. శుక్రవారం ఉదయం రాప్తాడు నియోజకవర్గం సీకేపల్లి చేరుకున్న లోకేష్‌కు టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. లోకేష్‌ను చూసేందుకు సీకేపల్లి మహిళలు, యువత, వృద్దులు భారీగా రోడ్లపైకి వచ్చారు. అందరినీ కలుస్తూ వారి సమస్యలు యువనేత తెలుసుకుంటున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి అంటూ ఈ సందర్భంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామంటూ హామీ ఇచ్చారు. కరెంట్ బిల్లు ఎక్కువొచ్చిందని, పెన్షన్లు కట్ చేశారని పలువురు వృద్ధులు ఆవేదన చెందారు. 'మీ పెన్షన్లే కాదు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది పెన్షన్లు కట్ చేశారు. మరో ఆరు లక్షల పెన్షన్లు లేపేయడానికి జగన్ ప్రభుత్వం సిద్ధం అవుతుంది. అర్హులైన అందరికీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు అందజేస్తాం' అని లోకేష్ భరోసా ఇచ్చారు. చిరు వ్యాపారులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అంటూ లోకేష్ హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

కొమురం భీమ్
Komurambheem Telugu Daily


# సీతారామంతోనే గుర్తింపు

## నానితో నటించే ఛాన్స్ వచ్చిందన్న మృణాల్ ఠాకూర్

సీరియల్ స్టార్‌గా కెరీర్‌ను ప్రారంభించి హీరోయిన్‌గా మారిన అందాల భామ మృణాల్ ఠాకూర్ లవ్ సోనియా సినిమాతో వెండితెర పైకి రంగ ప్రవేశం చేశారు. సూపర్ 30, తుఫాన్, జెర్సీ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఈ ముద్దుగుమ్మ 'సీతారామం' తో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. ఈ మూవీలో ఆమె నటనకు మంచి మార్కులే పడ్డాయి. అభిమానుల మెప్పుతో పాటు విమర్శకుల ప్రశంసలు లభించాయి. ఫలితంగా నాని తర్వాతి సినిమాలో హీరోయిన్ అవకాశాన్ని ఆమె కొట్టేశారు. సీతారామం సినిమా చేయకుంటే నాని ప్రాజెక్టులో నటించే అవకాశం వచ్చేది కాదని మృణాల్ ఠాకూర్ తాజాగా చెప్పారు. నాని తర్వాతి సినిమాకు వర్కింగ్ టైటిల్‌గా 'నాని 30'అని వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరిలో పూజా కార్యక్రమాలు జరుపుకొంది. ఈ ప్రాజెక్టు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని మృణాల్ ఠాకూర్ తెలిపారు. నానితో చేసే సినిమా స్క్రిప్ట్‌ను నేను చదివాను. అది చాలా అద్భుతమైన కథతో రూపొందింది. ఇటువంటి చిత్రబృందంతో పనిచేస్తున్నందుకు పని చేస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. డైరెక్టర్‌గా శౌర్యువ్‌కు ఇది మొదటి



సినిమా. ఈ చిత్రంలో నటించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. 'సీతారామం' చేయకుంటే నాని సినిమాలో అవకాశం వచ్చి ఉండేది కాదు. సీత పాత్ర అనేది ఇప్పటికే బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేసింది. ఫిల్మ్ మేకర్స్‌ను కలసినప్పుడు 'సీతారామం' లాంటి మంచి కథ ప్రస్తుతం లేదు. అద్భుతమైన స్క్రిప్ట్ వస్తే చెబుతామంటున్నారు. భాషలకతీతంగా సినిమాలు చేయాలని ఉంది' అని మృణాల్ ఠాకూర్ వివరించారు. 'నాని 30' కి డెబ్యుటెంట్ శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కించనున్నారు. మృణాల్ ఠాకూర్ తాజాగా 'గుమ్రా' లో నటించారు. ఆదిత్య రాయ్ కపూర్‌కు జంటగా కనిపించారు. తమిళ్ హిట్ ఫిలిం 'తడమ్'కు రీమేక్‌గా సినిమా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 7న విడుదల కానుంది.

## మీటర్ ప్రమోషన్‌లో కిరణ్ బిజీ




టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మీటర్ . కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీ ఏప్రిల్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో కిరణ్ అబ్బవరం టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది. మీటర్ టీం ప్రస్తుతం కడపలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇనిస్టిట్యూట్‌కు వెళ్లింది. హీరోహీరోయిన్లు కిరణ్ అబ్బవరం, అతుల్యరవిని చూసేందుకు పెద్ద సంఖ్యలో మూవీ లవర్స్, విద్యార్థులు కాలేజ్‌కు తరలివచ్చారు. కిరణ్‌అబ్బవరంతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. మీటర్‌లో కోలీవుడ్ భామ అతుల్య రవి ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమాతో రమేశ్ కదూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నాడు. మీటర్ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఓ బేబీ జారిపోమాకే, ఛమ్మక్‌ఛమ్మక్ పోరి సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మరోవైపు మీటర్ టీజర్ కూడా సినిమాపై క్యూరియాసిటీని కలిగించడంతోపాటు అంచనాలు పెంచుతోంది. కిరణ్ అబ్బవరం ఇప్పటికే రూల్స్ రంజన్ లో కూడా నటిస్తుండగా.. మరోవైపు ఇటీవలే కొత్త ప్రాజెక్ట్ ఐం9ను కూడా లాంఛ్ చేశాడు. విశ్వకరుణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

## షూటింగ్ పూర్తి చేసుకున్న విరూపాక్ష





మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ డిఫరెంట్ జానర్‌లో సినిమాలు చేస్తున్న రావాల్సినంత గుర్తింపు మాత్రం రావడం లేదు. ఆయన సినిమాలను జనాలు ఆదరిస్తున్నా.. కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించలేక పోతున్నాయి. ప్రస్తుతం సాయిధరమ్ రెండు సినిమాలను సెట్స్ మీదు ఉంచాడు. అందులో విరూపాక్ష ఒకటి. కార్తిక్ దండు దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్‌లో భారీ అంచనాలే నెలకొన్నాయి. దానికి తగ్గట్లే ఇటీవలే రిలీజైన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. మిస్టరీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ 21న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రబృందం వరుస అప్‌డేట్‌లు ప్రకటిస్తూ సినిమాపై ఆసక్తి క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేసుకుంది.

# దసరాకు ఎన్‌బికె 108

## బాలకృష్ణ లుక్‌తో పోస్టర్ విడుదల

ఈ ఏడాది సంక్రాంతికికి 'వీరసింహారెడ్డి' అలరించారు నందమూరి బాలకృష్ణ. సంక్రాంతి బరిలో విజయం అందుకున్న ఆయన దసరాకు ఆయుధ పూజ చేయడానికి సిద్ధమవుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం 'ఎన్‌బీకే 108' రెగ్యులర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరా బరిలో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు విజయ దశమికి ఆయుధపూజ అంటూ బాలకృష్ణ లుక్‌తో ఓ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. 'అన్న దిగిండు.. ఈ సారి మీ ఊహకు మించి' అన్న క్యాప్షన్‌తో ఉగాది విడుదల చేసిన బాలకృష్ణ లుక్ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అందుకు ధీటుగా మరో పోస్టర్ విడుదల చేశారు. అందులో బాలకృష్ణ ఉగ్ర రూపంలో చాలా పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. అదే పోస్టర్‌లో ఓ పక్క అమ్మవారు కూడా ఉన్నారు. ఇందులో బాలయ్య తెలంగాణ యాసలో మాట్లాడనున్నారని తెలుస్తోంది. కాజల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీలా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల కాజల్ షూటింగ్‌లో అడుగు పెట్టారు. అనిల్ రావిపూడి




మార్క్‌ఎంటర్‌టైన్‌మెంట్‌తో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## బెల్లంకొండ ఛత్రపతి టీజర్ విడుదల



టాలీవుడ్ యువ నటుడు బెల్లంకొండ శ్రీనివాస్ బాలీవుడ్ బాట పట్టాడు. ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో 'ఛత్రపతి' అనే సినిమాని చేస్తున్నాడు. స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో ప్రభాస్ నటించిన సూపర్ హిట్ తెలుగు మూవీ 'ఛత్రపతి'కి ఇది రిమేక్. నుస్రత్ బరుచా హీరోయిన్‌గా నటిస్తోంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ని, టీజర్‌ని మూవీ టీం తాజాగా విడుదల చేసింది. దీనిపై ట్విట్టర్ వేదికగా పలువురు నెటిజన్లు స్పందిస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈ టీజర్ గురించి బెల్లింకొండ ట్విట్టర్‌లో ఓ పోస్టుని షేర్ చేశాడు. అందులో.. 'యాక్షన్ మొదలైంది. ఛత్రపతి టీజర్ వచ్చేసింది. మే 12న థియేటర్స్‌లో విడుదల అవుతుంది' అని రాసుకొచ్చాడు. ఈ టీజర్‌ని చూసిన పలువరు నెటజన్లు స్పందిసస్తూ కామెంట్లు చేస్తున్నారు. 'ఆ టీజర్ చూస్తుంటే.. రోమాలు నిక్కబోడుచుకుంటున్నాయి' అని ఓ నెటిజన్ రాసుకొచ్చాడు.

# సల్మాన్ చిత్రం నుంచి బతుకమ్మ పాట విడుదల

దశాబ్దాలుగా బాలీవుడ్ ఇండస్ట్రీని రారాజులా ఏలుతున్న సల్మాన్‌ను గత రెండేళ్లుగా వరుస ఫ్లాపులు ఇబ్బంది పెడుతున్నాయి. నిజానికి గతేడాది సల్మాన్ నుండి ఒక్క సినిమా కూడా రాలేదు. ఆ ముందటి ఏడాది రెండు సినిమాలు విడుదల కాగా.. రెండూ నిర్మాతలకు తేరుకోని నష్టాల్ని మిగిల్చాయి. దాంతో సల్మాన్ కొంచెం గ్యాప్ తీసుకుని రెండు సినిమాలతో అభిమానులలో ఉత్సాహం నింపడానికి రెడీ అయ్యాడు. సల్మాన్ ప్రస్తుతం రెండు సినిమాలు సెట్స్‌మీద ఉంచాడు. అందులో 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' ఒకటి. ఈద్ సందర్భంగా ఏప్రిల్ 4న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలు సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేశాయి. పైగా వెంకీ కీలకపాత్ర పోషించనుండటంతో తెలుగులోనూ విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. తాజాగా చిత్రబృందం ఈ సినిమా నుంచి బతుకమ్మ సాంగ్‌ను రిలీజ్



చేసింది. లేటెస్ట్‌గా విడుదలైన ఈ పాట శ్రోతలను తెగు ఆకట్టుకుంటుంది. కేవలం తెలుగు వెర్షన్‌ను రిలీజ్ చేశారా? లేదంటే హిందీలోనూ తెలుగు సాహిత్యమే ఉంటుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పాటలో బతుకమ్మ పండుగ ఉట్టిపడేట్టు కనిపిస్తుంది. భూమిక, పూజా హెగ్డే దాండియా స్టెప్స్ అదిరిపోయాయి. పాట చివర్లో సల్మాన్ పంచలో దర్శనమివ్వడం పాటకే హైలేట్‌గా నిలిచింది. ఫర్హాద్ సమ్‌జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన 'వీరమ్'కు రీమేక్‌గా తెరకెక్కుతుంది. తెలుగులో 'వీరుడొక్కడే' పేరుతో డబ్బింగ్ అయింది. సల్మాన్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. జగపతిబాబు కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు దేవి ప్రసాద్, రవి బస్రూర్, హిమేశ్ రేషమ్మియా సంగీత దర్శలుగా వ్యవహరిస్తున్నారు.




Printer, Published and Owned by MEKALA THIRUMALA at H.No. 21-1-29/A/J/1, GODAVARIKAHNI, Dist. Peddapalli, TELANGANA STATE - 505 209.
Printers : Yashashwin Printers, Godavarikhani. Editor : Mulkala Prasad, RNI No. : TELTEL/2019/79009, e-mail : komurambheemnews@gmail.com, Mobile : 8522024855